RNI No: TGTEL/25/A2649

VOICE OF PRAJALU

# వాయిస్ ఆఫ్ ప్రజలు

ప్రజల గొంతుక - నిజం కోసం..

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMABAD ADILABAD

హైదరాబాద్ | మంగళవారం, జూన్ 23, 2026 | తెలుగు దినపత్రిక | సంపుటి:1 | సంచిక : 62 | పేజీలు: 8 | వెల : రూ.1




## నష్టాల బాటలో ఎల్ఐసీ

# ఢిల్లీలో రేవంత్ బిజీ బిజీ



న్యూఢిల్లీ, జూన్ 22 : ఢిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వరుసగా కేంద్ర మంత్రులతో భేటీ అవుతున్నారు. సోమవారం ఉదయం కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో సీఎం రేవంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. దాదాపు 20 నిమిషాల పాటు సాగిన ఈ కీలక సమావేశంలో రాష్ట్రానికి సంబంధించిన పలు రక్షణ రంగ భూములు, ప్రాజెక్టుల అంశాలపై ఇద్దరు నేతలు చర్చించారు. లంగర్ హౌస్ బాపూ ఘాట్ వద్ద చేపడుతున్న గాంధీ సరోవర్ ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన రక్షణ శాఖ భూములను బదలాయించినందుకుగాను కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు సీఎం రేవంత్‌రెడ్డి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.దేశ సమగ్రత, రక్షణకు సంబంధించిన అంశం అయినందువల్ల ఆదిలాబాద్‌లో ఎయిర్‌ఫోర్స్ విమానాశ్రయం ఏర్పాటుకు తెలంగాణ ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ విమానాశ్రయంలో ఎయిర్ ఫోర్స్ టెర్మినల్‌తో పాటు

(మిగతా 2వ పేజీలో)



# తుంగభద్ర సరికొత్త రికార్డు

## 3 రాష్ట్రాల సీఎంలతో ప్రారంభోత్సవం

బెంగళూరు, జూన్ 22 : రాజకీయాల్లో అత్యంత అరుదైన, చారిత్రాత్మక ఘట్టానికి కృష్ణానది ఉపనది అయిన తుంగభద్ర వేదిక కాబోతోంది. గతేడాది చోటుచేసుకున్న ఒక ఊహించని జల విపత్తును సవాల్‌గా తీసుకున్న ఏపీ, కర్ణాటక ప్రభుత్వాలు.. రికార్డు సమయంలో డ్యామ్ రూపురేఖలనే మార్చేశాయి. కేవలం ఒకే ఒక్క ఆఫ్-సీజన్ వ్యవధిలోనే జలాశయానికి ఉన్న మొత్తం 33 క్రెస్ట్ గేట్లను అత్యంత విజయవంతంగా పునరుద్ధరించాయి. ఈ ఇంజనీరింగ్ అద్భుతాన్ని ఆవిష్కరిస్తూ.. జూన్ 25న మునిరాబాద్ కొప్పల్ వద్ద నిర్వహించబోయే తుంగభద్ర నూతన గేట్ల ప్రారంభోత్సవ వేడుక కు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక ముఖ్యమంత్రులు హాజరుకానున్నారు. ఈ మేరకు ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడిని అధికారికంగా ఆహ్వానించేందుకు కర్ణాటక ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం సోమవారం ఏపీ సచివాలయానికి వచ్చింది. గతేడాది ఆగస్టు 10న అర్ధరాత్రి జరిగిన ఘోర ప్రమాదం కారణంగా తుంగభద్ర డ్యామ్ 19వ నంబర్ క్రెస్ట్ గేట్ చైన్ లింక్ తెగిపోవడంతో.. వరద ఉధృతికి ఆ గేట్ కొట్టుకుపోయింది. ఆ సమయంలో జలాశయం నుంచి దాదాపు 35,000 క్యూసెక్కుల నీరు వృధా అయింది. దీంతో రాయలసీమ, కర్ణాటక రైతాంగంలో తీవ్ర గుండెకోత మిగిలింది. ఆ క్లిష్ట పరిస్థితుల్లో ఏపీ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అక్కడే మకాం వేయగా.. సుప్రసిద్ధ నిపుణుడు కన్నయ్యనాయుడు బృందం యుద్ధప్రాతిపదికన శ్రమించి

(మిగతా 2వ పేజీలో)

# ప్రభుత్వ ప్రతిష్ఠ దెబ్బతీసే ప్రయత్నాలు జరుగుతున్నాయి



### జాగ్రత్తగా ఉండాలి

### అధికారులకు చంద్రబాబు దిశానిర్దేశం

విజయవాడ, జూన్ 22. ( వాయిస్ టుడే ) : రాష్ట్రంలోని కొన్ని రాజకీయ పార్టీలు చేస్తున్న కుట్రల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు హెచ్చరించారు. ప్రతి సంఘటనకు కుల, మత రంగు పులిమి, వివాదాస్పదం చేయడం ద్వారా రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రభుత్వ ఉద్యోగులు, అధికారుల ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు దుష్ప్రచారం, తప్పుడు ప్రచారాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. సోమవారం సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రంలో వివిధ శాఖల పనితీరుపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. విద్వేషాలను రెచ్చగొట్టేలా సాగుతున్న తప్పుడు ప్రచారాలను, ఘటనలను అరికట్టేందుకు అధికారులు, ఉద్యోగులు చొరవ చూపాలన్నారు. ఇటీవల జరిగిన కొన్ని నేరాలకు మానసిక సమస్యలు, మరికొన్నింటికి గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వ్యసనం కారణమని ఆయన విశ్లేషించారు. ప్రభుత్వం పాత కేసులను సైతం పరిష్కరిస్తోందని, 2019లో జరిగిన నేరాలను ఇప్పుడు గుర్తించి నిందితులను పట్టుకుని శిక్షలు పడేలా చేస్తున్నామని తెలిపారు. తప్పు చేసిన వారు చట్టం నుంచి తప్పించుకోలేరనే వాస్తవాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు.వాహనాల నంబర్ ప్లేట్ల విషయంలో నిబంధనలను కఠినంగా అమలు చేయాలని చంద్రబాబు ఆదేశించారు. నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగానే నంబర్ ప్లేట్లు ఉండేలా చూడాలన్నారు. రాష్ట్ర అభివృద్ధికి సాంకేతికత కీలకమని, ఈ నేపథ్యంలో క్వాంటం ఆర్క్, సెమీకండక్టర్ పార్క్

(మిగతా 2వ పేజీలో)



## చిరంజీవితో రామచంద్రరావు భేటీ

హైదరాబాద్, జూన్ 22 : వాయిస్ టుడే : తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. టాలీవుడ్ అగ్ర కథానాయకుడు, మెగాస్టార్ చిరంజీవితో భారతీయ జనతా పార్టీ తెలంగాణ అధ్యక్షుడు రామచందర్ రావు హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ సమావేశం జరిగిన కొద్దిసేపటికే అందుకు సంబంధించిన ఫోటోలు బయటకు రావడంతో అటు పొలిటికల్ సర్కిల్‌లో, ఇటు సోషల్ మీడియా వేదికల్లో తీవ్ర చర్చకు దారి తీశాయి. గత కొన్నేళ్లుగా ప్రత్యక్ష రాజకీయాలకు పూర్తిగా దూరంగా ఉంటూ.. కేవలం సినిమాలకే పరిమితమైన మెగాస్టార్ చిరంజీవిని బీజేపీ ముఖ్య నేత కలవడం వెనుక ఉన్న అసలు కారణాలపై రకరకాల విశ్లేషణలు మొదలయ్యాయి.అయితే, ఈ భేటీ వెనుక ఉన్న కారణాన్ని బీజేపీ వర్గాలు వెల్లడించాయి. కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం విజయవంతంగా 12 ఏళ్ల సుదీర్ఘ పాలనను పూర్తి చేసుకుంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని బీజేపీ దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా 'మహాజన్ సంపర్క్ అభియాన్' పేరిట ఒక ప్రత్యేక ప్రజా కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. మోదీ ప్రభుత్వం సాధించిన చారిత్రాత్మక విజయాలు, దేశ రక్షణ, ఆర్థిక రంగాల్లో తీసుకొచ్చిన మార్పులు, అమలు చేసిన సంక్షేమ పథకాలను సమాజంలోని వివిధ రంగాల ప్రముఖులకు వివరించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. అందులో భాగంగానే రామచందర్ రావు మెగాస్టార్‌ను కలిసి.. మోదీ 12 ఏళ్ల పాలనా ప్రగతికి సంబంధించిన ఒక స్పెషల్ బుక్, బ్రోచర్లను చిరంజీవికి అందజేశారు. ఈ సందర్భంగా దేశ ఆర్థిక పురోగతి, వివిధ రంగాల అభివృద్ధిపై ఇరు ప్రముఖుల మధ్య కాసేపు ఆసక్తికర చర్చ సాగినట్లు సమాచారం.ఈ సమావేశం కేవలం మర్యాదపూర్వకమైనదని, ప్రభుత్వ విజయాలను వివరించడానికే తాము మెగాస్టార్‌ను కలిశామని బీజేపీ నేతలు పైకి చెప్తున్నప్పటికీ.. అంతర్గతంగా మాత్రం రాజకీయ సమీకరణాల చర్చ జోరందుకుంది. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రజారాజ్యం పార్టీని స్థాపించి ఆ తర్వాత కాంగ్రెస్‌లో విలీనం చేసి కేంద్ర మంత్రిగా పనిచేసిన చిరంజీవికి రాజకీయాలపై అపారమైన అనుభవం ఉంది. ఆ తర్వాత ఆయన పాలిటిక్స్‌కు గుడ్ బై చెప్పి మళ్లీ సినిమాల్లో బిజీ అయ్యారు. ప్రస్తుతం వరుస సినిమాలతో దూసుకుపోతున్న చిరు.. ఈ భేటీ ద్వారా మళ్లీ యాక్టివ్ పాలిటిక్స్‌లోకి రీ-ఎంట్రీ ఇస్తారా..? ఒకవేళ వస్తే కాషాయ జెండా కప్పుకునే అవకాశం ఉందా? అనే ఊహాగానాలు జోరందుకున్నాయి.ఈ చర్చకు మరో ప్రధాన కారణం.. చిరంజీవి తమ్ముడు, జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇప్పటికే కేంద్రంలోని ఎన్డీయే కూటమిలో కీలకమైన భాగస్వామిగా కొనసాగుతున్నారు. అటు ఏపీ ప్రభుత్వంలోనూ భాగస్వామిగా ఉన్నారు. తమ్ముడు పవన్ కళ్యాణ్ మోదీ ప్రభుత్వంతో అత్యంత సన్నిహిత సంబంధాలు కలిగి ఉన్న నేపథ్యంలో.. తాజా రాజకీయ సమీకరణాలు అన్న చిరంజీవిని కూడా బీజేపీ వైపు ఆకర్షిస్తున్నాయా? అనే కోణంలో విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అయితే ఇది మర్యాదపూర్వక భేటీనా.. లేక ఇటు బీజేపీకి, అటు చిరంజీవికి మైలేజ్ ఇచ్చే సమావేశమా? అనేది తేలాల్సి ఉంది.

# బీజేపీ ప్లాన్‌గా జనసేన

హైదరాబాద్ , జూన్ 22, ( వాయిస్‌టుడే) : తెలంగాణలో జనసేన ను మరింత యాక్టివ్ చేశారు పవన్ కళ్యాణ్. అయితే పవన్ వెనుక బిజెపి ఉందన్నది ఒక అనుమానం. ప్రధాని నరేంద్ర మోడీ హైదరాబాద్ పర్యటన సమయంలో చంద్రబాబుతో పాటు పవన్ ఇంటికి వెళ్లారు. అటు తరువాతనే పవన్ తెలంగాణ పాలిటిక్స్ లో యాక్టివ్ అయ్యారు. అందుకే పవన్ వెనుక బిజెపి ఉందన్న అనుమానం ఎక్కువమందిలో ఉంది. పైగా ఇటీవల జరిగిన పరిణామాలు చాలా వేగంగా ఉన్నాయి. ఒకదానికొకటి సింక్ అవుతున్నాయి. అయితే తెలంగాణలో చంద్రబాబు స్లో అయ్యారు. పవన్ కళ్యాణ్ దూకుడు పెంచుతున్నారు. ఇదంతా వ్యూహాత్మక మా అన్న అనుమానాలు ఉన్నాయి. ఎందుకంటే తెలంగాణ సమాజంలో చంద్రబాబును వ్యతిరేకిగా చూపించారు. అందుకే ఆయన సైలెంట్ గా ఉంటేనే తెలంగాణ రాజకీయాల్లో రాణించగలరు. అదే పవన్ దూకుడుగా వ్యవహరిస్తే...

(మిగతా 2వ పేజీలో)




# కీలక సంస్థల భద్రతలో సీఐఎస్ఎఫ్‌కు పెను సవాళ్లు: కేంద్ర మంత్రి బండి సంజయ్

న్యూఢిల్లీ: వాయిస్ టుడే : దేశ ఆర్థిక వ్యవస్థకు కీలకమైన సంస్థల భద్రతలో కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం (సీఐఎస్ఎఫ్) పాత్ర మరింత కీలకంగా మారిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ప్రపంచవ్యాప్తంగా మారుతున్న భద్రతా పరిస్థితులు, సైబర్ దాడులు, డ్రోన్ సాంకేతికత దుర్వినియోగం వంటి కొత్త సవాళ్లను ఎదుర్కొనేందుకు సీఐఎస్ఎఫ్ ఎల్లప్పుడూ

(మిగతా 2వ పేజీలో)

# జూలై 2న ఉద్యమకారుల భూ పోరాట కార్యక్రమం

**తెలంగాణ రక్షణ సేన నాయకులు గొరిగే నరసింహ కురుమ**

**చెంగిచెర్ల లో తెలంగాణ రక్షణ సేన పార్టీ జెండా ఆవిష్కరణ**



సికింద్రాబాద్/చెంగిచెర్ల, జూన్ 22(వాయిస్ టుడే ప్రతినిధి): ఉద్యమకారుల భూ పోరాట కార్యక్రమం జూలై 2 న తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో ఉప్పల్ భగాయత్ లో నిర్వహించడం జరుగుతుందని తెలంగాణ రక్షణ సేన నాయకులు గొరిగే నరసింహ కురుమ తెలిపారు. అందులో భాగంగా మేడిపల్లి చెంగిచెర్ల లో తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర నాయకులు గొరిగే నరసింహ ఆధ్వర్యంలో ఉద్యమకారులను కలుపుకొని జండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించి అనంతరం పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా,తెరాస గ్రేటర్ హైదరాబాద్ ప్రోగ్రాం ఇంచార్జి దూగుంట నరేష్ ప్రజాపతి,మేడ్చల్ టి ఆర్ ఎస్ ఇంచార్జి లలిత యాదవ్, తెలంగాణ ఉద్యమకారులు పాల్గొన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ.... ఉద్యమ కారులకు టి ఆర్ ఎస్ పార్టీ అండగా ఉంటుందని, ఉద్యమకారులకు ప్రభుతం ఇచ్చిన హామీలు నెరవేర్చే దాకా ఉద్యమకారుల పక్షాన పోరాడుతుందని అన్నారు. తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల స్థలం, గుర్తింపు కార్డులు,పెన్షన్స్ ఇచ్చేంతవరకు భూ పోరాటమాగదు అని హెచ్చరించారు. ఉద్యమకారుల భూ పోరాట కార్యక్రమానికి అన్ని పార్టీలకు అతీతంగా ఉద్యమ కారులు హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ,మళ్ళారి అనిల్,రామగిరి ప్రకాష్, గౌరీ గణేష్,బీరకాయల మధుసూదన్, గ్రేటర్ హైదరాబాద్ సీనియర్ తెలంగాణ ఉద్యమ నాయకులు గోపు సదానంద్, రామ్ కోటి ప్రజపతి, కొప్పుల అర్జున్,పెరుమాళ్ళ సుదీనా, గణేష్, గోరిగే రాధిక,పద్మజ,మెడ బాపూరాజు, చిందం భాస్కర్, దామెర కుమార్, వెంకటేష్ కురుమ, శివ పటేల్ , సతీష్ , రమేష్,వినయ్,శ్రీనివాస్ సత్యనారాయణ,శివశంకర్, యాకుబ్ పాషా, దేవ, బీరప్ప రామ్ రెడ్డి , బిక్షపతి, మధు సుధన్, మల్లేష్,ఇతర ఉద్యమకారులు పాల్గొన్నారు.



## కాళేశ్వరం మున్నూరుకాపు సత్ర నిర్మాణానికి రూ.2 లక్షల విరాళం

హైదరాబాద్ (వాయిస్ టుడే) : కాళేశ్వరం శ్రీ ముక్తీశ్వర స్వామి మున్నూరుకాపు నిత్యాన్నదాన సత్ర భవన నిర్మాణానికి మున్నూరుకాపు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు, అక్షర గర్ల్స్ హాస్టల్ గ్రూప్ ఆఫ్ ఛైర్మన్ బండారి అనిల్ పటేల్ రూ.2 లక్షల విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు, మున్నూరుకాపు సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు వద్దిరాజు రవిచంద్ర చేతుల మీదుగా విరాళం చెక్కును కాళేశ్వరం ట్రస్ట్ బోర్డ్ ఛైర్మన్ బండి సంజీవ్, ట్రెజరర్ ముకుందా అనిల్లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు యువత రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, కాళేశ్వరం ట్రస్ట్ బోర్డ్ సభ్యులు యాద క్రాంతి పటేల్, మున్నూరుకాపు యువత గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు మామిడి బాలకృష్ణతో పాటు రాళ్లబండి శేఖర్, బొల్లం సురేష్, కావేరి రామకృష్ణ, అడప సంతోష్, చిగురు సంతోష్ తదితరులు పాల్గొన్నారు. సత్ర భవన నిర్మాణానికి సమాజానికి చెందిన దాతలు ముందుకు రావడం అభినందనీయమని పలువురు నాయకులు పేర్కొన్నారు.



## మాదిగల శ్మశానవాటికను ఆక్రమణదారుల నుండి విముక్తి కల్పించాలి

**అరుంధతి వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు**

సికింద్రాబాద్ జూన్ 22 (వాయిస్ టుడే ప్రతినిధి): మల్లాపూర్‌లోని బాబు జగ్జీవన్ రామ్ భవన్ కమ్యూనిటీ హాల్ విస్తరణ, నోమ కళ్యాణ వేదిక పక్కన ఉన్న మాదిగల హిందూ శ్మశానవాటిక ఆక్రమణదారుల కబ్జా నుండి విముక్తి కల్పించాలని ఆధునికరంగా తీర్చి దిద్దాలని అరుంధతి వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు కోరారు. ఈ మేరకు ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డిని కలిసిన అరుంధతి వెల్ఫేర్ సొసైటీ సభ్యులు సొసైటీ ప్రెసిడెంట్ యెడల గణేష్ ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి స్పందిస్తూ.. బాబు జగ్జీవన్ రామ్ పేరు మీద ఉన్న భవన్‌కు ఇబ్బంది కలగనివ్వననీ, మాదిగ సోదరుల స్మశానవాటిక స్థలం కాపాడటం నా బాధ్యత వెంటనే రెవెన్యూ మున్సిపల్ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తా ఆక్రమణలు ఉంటే తొలగించి స్మశానవాటిక అభివృద్ధి చేస్తాం ప్రభుత్వ పెద్దల దృష్టికి కూడా తీసుకెళ్తా అని హామీ ఇచ్చారు. దళిత సోదరుల ఆత్మగౌరవానికి భంగం కలగనివ్వమని, సామాజిక న్యాయం కోసం కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమం లో మల్లాపూర్ అరుంధతి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఏడల గణేష్ వెంకట్ ప్రసాద్, లక్ష్మీపతి,రవి,మురళి,ఉదయ్,మహేష్,శివశంకర్,వినేయ్ ప్రణయ్, ధనరాజ్,సుధాకర్ ప్రసాద్, మరియు మల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు కప్పర సాయి గౌడ్ ,నెమలి అనిల్ ,బెల్లం శ్రీను ,టిల్లు ముదిరాజ్ ,విజయ్ రెడ్డి ,బాలరాజ్ ,ఉపేందర్ ,తదితరులు పాల్గొన్నారు.

## మాజీ డిప్యూటీ మేయర్‌తో డిప్యూటీ కమిషనర్ భేటీ



సికింద్రాబాద్, జూన్ 22 (వాయిస్ టుడే ప్రతినిధి): జీహెచ్ఎంసీ తార్నాక సర్కిల్‌కు నూతనంగా నియమితులైన డిప్యూటీ కమిషనర్ సుధీర్ సింగ్, గ్రేటర్ హైదరాబాద్ మాజీ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, తెలంగాణ ప్రభుత్వ ఉద్యమకారుల కమిటీ సభ్యుడు మోతే శోభన్ రెడ్డిని తార్నాకలోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తార్నాక సర్కిల్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యలు, జీహెచ్ఎంసీ ఆమోదించిన పెండింగ్ పనుల పురోగతిపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా రోడ్ల మరమ్మతులు, డ్రైనేజీ వ్యవస్థల మెరుగుదల, పారిశుద్ధ్య నిర్వహణ, మౌలిక వసతుల అభివృద్ధి వంటి అంశాలపై సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతున్న ఎస్ఐఆర్ సర్వే నిర్వహణకు సంబంధించిన అంశాలపైనా చర్చించి, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సర్వేను సమర్థవంతంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అభిప్రాయాలు పంచుకున్నారు. వర్షాకాలం నేపథ్యంలో జీహెచ్ఎంసీ ఏర్పాటు చేసిన మాన్సూన్ ఎమర్జెన్సీ టీమ్ పనితీరు, నీటి నిల్వల నివారణ, డ్రైనేజీ సమస్యల పరిష్కారం, చెట్ల కూల్చివేతలు, ట్రాఫిక్ అంతరాయాల నివారణకు చేపడుతున్న చర్యల గురించి డిప్యూటీ కమిషనర్ వివరించారు. ఈ సందర్భంగా మోతే శ్రీలత శోభన్ రెడ్డి మాట్లాడుతూ తార్నాక సర్కిల్ పరిధిలోని ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు మరింత చొరవ చూపాలని సూచించారు. మోతే శోభన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తే అభివృద్ధి పనులు వేగవంతమవుతాయని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం, మౌలిక సదుపాయాల మెరుగుదలతో పాటు వర్షాకాలంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టేందుకు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.



## డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి...

**చిలుకలగూడ ఏసీపీ కె. శశాంక్ రెడ్డి...**

**విద్యార్థులకు పోలీసుల అవగాహన...**

సికింద్రాబాద్, జూన్ 22 (వాయిస్ టుడే ప్రతినిధి): విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన భవిష్యత్తును నిర్మించుకోవాలని చిలుకలగూడ ఏసీపీ కె. శశాంక్ రెడ్డి సూచించారు. వారసిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని నేతాజీ పబ్లిక్ స్కూల్‌లో సోమవారం "డ్రగ్స్ దుర్వినియోగం మరియు డ్రగ్స్ అక్రమ రవాణా" అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రగ్స్ తాత్కాలిక ఆనందాన్ని ఇచ్చినా జీవితాన్ని నాశనం చేస్తాయని, మాదకద్రవ్యాల వినియోగం ఆరోగ్య సమస్యలతో పాటు నేరాలకు దారితీసే ప్రమాదం ఉందని విద్యార్థులకు వివరించారు. డ్రగ్స్ వినియోగం, నిల్వ లేదా విక్రయం చట్టరీత్యా శిక్షార్హమని, "డ్రగ్స్‌కు నో చెప్పండి -- మీ భవిష్యత్తుకు అవును చెప్పండి" అనే సందేశంతో ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో వారసిగూడ ఇన్‌స్పెక్టర్ రాజేందర్ గౌడ్, ఎస్సై వసంత్ నాయక్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# తాగునీటి కోసం అల్లాడుతున్న అక్షయ కాలనీ వాసులు

## వాటర్ బోర్డుకు అసోసియేషన్ స్థానికుల మొర





బోడుప్పల్, వాయిస్ టుడే న్యూస్ జూన్ 22 : మేడ్చల్ -మల్కాజిగిరి జిల్లా, మేడిపల్లి మండలంలోని చెంగిచెర్ల పరిధిలో ఉన్న ఎం.ఎల్.ఆర్-అక్షయ కాలనీవాసులు గత కొంతకాలంగా తీవ్రమైన తాగునీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నారు. కాలనీలో నెలకొన్న నీటి సమస్యపై చర్యలు తీసుకోవాలని కోరుతూ వినాయక హౌస్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, బాధ్యులు సోమవారం స్థానిక వాటర్ బోర్డు కార్యాలయంలో అధికారులకు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భం గా అసోసియేషన్ ప్రతినిధు లు మాట్లాడుతూ, కాలనీలో తాగునీటి సరఫరా పూర్తిగా అస్తవ్యస్తంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటింటికి సకాలంలో నీరు అందకపోగా, అనేక రోజులు సరఫరా పూర్తిగా నిలిచిపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు మరియు చిన్న పిల్లలు తాగునీటి కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన దుస్థితి నెలకొందని వారు పేర్కొన్నారు. అంతేకాకుండా, నీరు సరఫరా అయ్యే రోజుల్లో కూడా తగిన మోతాదులో రాకపోవడంతో దిన దిన అవసరాలను తీర్చుకోవడం కూడా కష్టతరంగా మారిందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితులు ఇలాగే కొనసాగితే రాబోయే రోజుల్లో కాలనీ వాసుల ఆరోగ్యానికి ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందని వారు హెచ్చరించారు.వెల్ఫేర్ అసోసియేషన్ చేసిన ఈ విజ్ఞప్తిపై స్పందించిన వాటర్ బోర్డు అధికారులు, సమస్య తీవ్రతను పరిగణనలోకి తీసు కుంటామని హామీ ఇచ్చారు. అక్షయ కాలనీలో తలెత్తిన తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించి, నిరంతర నీటి సరఫరా అందేలా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో అసోసి యేషన్ అధ్యక్షులు పిల్లి శ్రీకాంత్, కార్యదర్శి డి.యజ్ఞనాథ్, కోశాధికారి డి.సతీష్ కుమార్ మరియు కాలనీ సభ్యులు పాల్గొన్నారు.



## పెండింగ్ సమస్యకు పరిష్కారం -- చెంగిచెర్ల రోడ్డు పనులకు వేగం

బోడుప్పల్, వాయిస్ టుడే న్యూస్, జూన్ 22 : చెంగిచెర్ల రోడ్డు విస్తరణ పనులకు ప్రధాన అడ్డంకిగా ఉన్న విద్యుత్ స్థంభాల మార్పుకు నిధులు మంజూరు కావడంతో సమస్య పరిష్కారమైంది. దీంతో బోడుప్పల్--చెంగిచెర్ల ప్రధాన రహదారి విస్తరణ పనులు వేగవంతం కానున్నాయి.ఈ సందర్భంగా మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ మాట్లాడుతూ, ప్రజల దీర్ఘకాలిక ప్రయోజనాల కోసం రోడ్డు విస్తరణ పనులు ఇక ఎలాంటి ఆటంకాలు లేకుండా కొనసాగుతాయని తెలిపారు. త్వరితగతిన పనులు పూర్తి చేసి రహదారిని ప్రజల వినియోగంలోకి తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేశారు.



## మేడిపల్లి నూతన సిఐకి శుభాకాంక్షలు తెలిపిన జక్క

మేడిపల్లి, వాయిస్ టుడే న్యూస్, జూన్ 22 : మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లి పోలీస్ స్టేషన్ నూతన సీఐగా పదవీ బాధ్యతలు చేపట్టిన డి.జలంధర్ రెడ్డి ని పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు. మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణలో ఆయన విశిష్ట సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ తమ శుభాకాంక్షలను తెలియజేశారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్ రెడ్డి, కొల్తూరి మహేష్, సీనియర్ నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు నిర్మల, నాయకులు జావీద్ ఖాన్, ఆకుల మధుకర్, శ్యామల శ్రీనివాస్, జిలాని పాషా, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి కిషన్ మోర్చా జిల్లా అధ్యక్షునిగా రెండవ సారి గడ్డం వెంకట్ రెడ్డి



మాడుగులపల్లి జూన్ 22 (వాయిస్ టుడే ): నల్గొండ జిల్లా బిజెపి కిషన్ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా మండలంలోని చెరువు పల్లి గ్రామానికి చెందిన గడ్డం వెంకట్ రెడ్డి రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ రైతు సమస్యలపై రైతులకు అందాల్సిన పథకాల పట్ల అవగాహన కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం రైతులకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినట్లు ఈ సందర్భంగా తెలియజేశారు. నన్ను కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షునిగా రెండవసారి ఎన్నుకున్నందుకు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు లకు కృతజ్ఞతలు తెలిపారు.

## బోడుప్పల్‌లో కాంగ్రెస్ బూత్ లెవెల్ ఏజెంట్లకు ప్రత్యేక శిక్షణ సదస్సు

**ముఖ్య అతిథిగా హాజరైన మేడ్చల్, మల్కాజ్గిరి డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్,**



బోడుప్పల్, వాయిస్ టుడే న్యూస్, జూన్ 22 : మల్కాజ్గిరి కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్‌లోని బోడుప్పల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నర్సింహా రెడ్డి ఆధ్వర్యంలో (స్పెషల్ ఇంటెన్సివ్ రెవిజన్) ప్రక్రియపై కాంగ్రెస్ బూత్ లెవల్ ఏజెంట్లకు బూత్త్యేక శిక్షణ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్-మల్కాజ్గిరి డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రెష్ యాదవ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా తోటకూర వజ్రెష్ యాదవ్ మాట్లాడుతూ, సర్ ప్రక్రియ ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేసే కీలక ప్రక్రియ అని, అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో ఉండేలా బి.ఎల్. ఏ లు క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు. ఓటరు జాబితాలో తప్పులు, లోపాలు లేకుండా చూసుకోవడం ప్రతి కార్యకర్త బాధ్యత అని పేర్కొన్నారు.అలాగే కాంగ్రెస్ పార్టీ బలోపేతంలో బూత్ స్థాయి కార్యకర్తల పాత్ర అత్యంత కీలకమని, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో బి.ఎల్.ఎ లు ముఖ్య భూమిక పోషించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, బి-బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వాయిస్

హైదరాబాద్
మంగళవారం 23 జూన్ 2026

# జీఎస్టీఏటీలో అప్పీళ్ల దాఖలుపై అవగాహన సదస్సు విజయవంతం




నాంపల్లి, జూన్ 22 ( వాయిస్ టుడే): ఆంధ్రప్రదేశ్ సేల్స్ టాక్స్ బార్ అసోసియేషన్ (APSTBA) ఆధ్వర్యంలో హైదరాబాద్ నాంపల్లిలోని కమిషనర్ కార్యాలయం 5వ అంతస్తులో ఉన్న స్టాఫ్ కాలేజీలో "జీఎస్టీఏటీలో అప్పీళ్ల దాఖలు" అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. వస్తు మరియు సేవల పన్ను అప్పీలేట్ ట్రిబ్యునల్ (GSTAT) ముందు అప్పీళ్ల దాఖలుకు సంబంధించిన చట్టపరమైన విధానాలు, ఆచరణాత్మక అంశాలు, విధివిధానాలపై పన్ను నిపుణులు, న్యాయవాదులు, అసోసియేషన్ సభ్యులు విస్తృతంగా చర్చించారు. జీఎస్టీ అప్పీలేట్ వ్యవస్థపై ప్రాక్టీషనర్లు, పన్ను చెల్లింపుదారుల్లో అవగాహన పెంపొందించడం, అప్పీళ్లను సకాలంలో మరియు కచ్చితంగా దాఖలు చేయాల్సిన అవసరాన్ని వివరించడం జరిగిందని అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. ప్రముఖ వక్తలు అప్పీలేట్ విచారణలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అవసరమైన ఆచరణాత్మక మార్గదర్శకాలు, చట్టపరమైన ఉత్తమ పద్ధతులను వివరించారు. ఈ సదస్సులో పెద్ద సంఖ్యలో పన్ను వృత్తి నిపుణులు హాజరై ఆసక్తిగా పాల్గొన్నారని.. నిపుణుల నుంచి విశేష స్పందన వచ్చిందని అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర జీఎస్టీఏటీ సభ్యులతో పాటు , పి.వి. సుబ్బారావు , రిటైర్డ్ జాయింట్ కమిషనర్ ఆఫ్ సేల్స్ టాక్స్ , ఆంధ్రప్రదేశ్ సేల్స్ టాక్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ జీలానీ బాషా , ఉపాధ్యక్షుడు ఎం. అమరేందర్ , జాయింట్ సెక్రెటరీ కె. నాసింగ్ రావు , జీసి మెంబర్స్ డా. టి. రమేష్ బాబు , కేవీ రమణ మూర్తి , ఉదయ్ భగవత్ , అంజలీ అగర్వాల్ మరియు అసోసియేషన్ సీనియర్ మెంబర్స్ వి. నాగేంద్ర ప్రసాద్ , ఎస్. ఎస్ సత్యనారాయణ సభ్యులు బి. దుర్గ ప్రసాద్ , కే. హుస్సేన్ వలి , ఎస్. రామా రావు తదితరులు పాల్గొన్నారు.



## నారాయణ కళాశాల విద్యార్థులకు డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కార్యక్రమం

సికింద్రాబాద్, జూన్ 22 (వాయిస్ టుడే ప్రతినిధి): ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలోని నారాయణ కళాశాలలో "డ్రగ్స్ దుర్వినియోగం, డ్రగ్స్ అక్రమ రవాణా" అంశంపై ఓయూ పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. హైదరాబాద్ సిటీ పోలీస్ చేపడుతున్న సే నో టు డ్రగ్స్ ప్రచారంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. డ్రగ్స్ తాత్కాలిక ఆనందాన్ని కలిగించినప్పటికీ జీవితాన్ని నాశనం చేస్తాయని, స్నేహితుల ఒత్తిడి లేదా ఆసక్తి కారణంగా ఎట్టి పరిస్థితుల్లోనూ మాదకద్రవ్యాలకు దగ్గర కాకూడదని సూచించారు. డ్రగ్స్ వినియోగం వల్ల మెదడు, గుండె, కాలేయం వంటి కీలక అవయవాలు దెబ్బతినడంతో పాటు చదువుపై ఏకాగ్రత తగ్గి భవిష్యత్తు అవకాశాలు కోల్పోయే ప్రమాదం ఉందని వివరించారు. అలాగే మాదకద్రవ్యాల వ్యసనం నుంచి బయటపడటం చాలా కష్టమని, మానసిక ఆందోళన, డిప్రెషన్ వంటి ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని తెలిపారు. హైదరాబాద్ సిటీ పోలీస్ ప్రత్యేకంగా రూపొందించిన అవగాహన పోస్టర్‌లోని సందేశాలను విద్యార్థులకు వివరించారు. డ్రగ్స్ కి దూరంగా ఉండి, భవిష్యత్తును కాపాడుకోవాలని, జీవితాన్ని నాశనం చేసి మీ కలల్ని, కుటుంబాలను దూరం చేస్తాయనే నినాదాల ద్వారా యువత ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని ఎంచుకోవాలని పిలుపునిచ్చారు.

డ్రగ్స్ వినియోగం, నిల్వ లేదా విక్రయం చట్టరీత్యా శిక్షార్హమైన నేరమని హెచ్చరించిన పోలీసులు, మాదకద్రవ్యాల దుర్వినియోగం లేదా అక్రమ రవాణాపై సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు లేదా నార్కోటిక్స్ హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ ఎం. మహేష్, సబ్-ఇన్‌స్పెక్టర్ జయచందర్, కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.




## అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలి

### తెలంగాణ అగ్రిగోల్డ్ బాధితుల సంఘం

సికింద్రాబాద్, జూన్ 22 (వాయిస్ టుడే ప్రతినిధి): అగ్రిగోల్డ్ బాధితుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కమిటీని నియమించాలని, ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేసి, కంపెనీకి చెందిన బినామీ ఆస్తులను స్వాధీనం చేసుకొని, బాధితులకు న్యాయం చేయాలని తెలంగాణ అగ్రిగోల్డ్ బాధితుల సంఘం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద తెలంగాణ అగ్రిగోల్డ్ బాధితుల సంఘం ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ ధర్నాలో పశ్య పద్మ మాట్లాడుతూ.. అగ్రిగోల్డ్ మోసాల వల్ల నష్టపోయిన బాధితులకు తక్షణ ఉపశమనం కల్పించాలని కోరారు. ఆత్మహత్య చేసుకున్న బాధితుల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, వెంచర్లలో స్థలాలు కొనుగోలు చేసిన వారికి వాటిని అప్పగించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో సుమారు మూడు లక్షల మంది అగ్రిగోల్డ్ బాధితులు ఉన్నారని, సమస్యలు పరిష్కారం కాకపోతే జూలైలో సచివాలయం ముట్టడి చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జి.వి.ఆర్., రజిత, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## బీఆర్ఎస్ ఎమ్మెల్యే కే.పీ. వివేకానంద వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేతల ఆగ్రహం

కుత్బుల్లాపూర్, జూన్ 22(వాయిస్ టుడే) కుత్బుల్లాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు, బీఆర్ఎస్ నాయకులు కే.పీ. వివేకానంద ఇటీవల చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా మండిపడ్డారు. ఆయన చేసిన వ్యాఖ్యలు పూర్తిగా నిరాధారమైనవని, ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని కాంగ్రెస్ నేతలు విమర్శించారు. నియోజకవర్గంలోని ప్రజా సమస్యలపై దృష్టి సారించకుండా, అభివృద్ధిని విస్మరించి రాజకీయ విమర్శలు చేయడం సరికాదని వారు హితవు పలికారు. అభివృద్ధి పనులను అడ్డుకోవడమే లక్ష్యంగా బీఆర్ఎస్ నేతలు వ్యవహరిస్తున్నారని, ప్రజలు అన్నీ గమనిస్తున్నారని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీపైన గాని, కాంగ్రెస్ పార్టీ నాయకులపైన గాని ఇలాంటి అవాకులు చవాకులు మాట్లాడితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు ఏ.ఆర్. సాదు యాదవ్, యువజన నాయకులు పృథ్వీ, శ్రీశైలం యాదవ్, గజేంద్ర , అమర్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.




## సీఎం రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించం: కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ జూన్ 22(వాయిస్ టుడే): హైదరాబాద్, గాంధీ భవన్: కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ఎమ్మెల్యే కేపీ వివేకానందపై తీవ్ర విమర్శలు గుప్పించారు. భూ కబ్జాలకు కేరాఫ్ అడ్రస్ ఎమ్మెల్యే వివేకానంద అని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావుపై ఎమ్మెల్యే వివేక్ మరోసారి అనుచిత వ్యాఖ్యలు చేస్తే కుత్బుల్లాపూర్‌లో తిరగనివ్వబోమని హెచ్చరించారు. టిడిపిలో గెలిచి అదే పార్టీని బేరం పెట్టిన వ్యక్తి వివేక్ అని విమర్శించారు. కమ్యూనిస్టు పార్టీ మినహా దాదాపు అన్ని పార్టీలను ఆయన మార్చారని అన్నారు. టీడీపీలో చేరి ఆ పార్టీని కూడా నిండా ముంచేశారని ఆరోపించారు.

వివేకానంద దొంగచాటుగా గెలిచిన ఎమ్మెల్యే అని, మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచినా కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెప్పుకోదగ్గ అభివృద్ధి చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ హయాంలో వేలాది ఇళ్లను పేదలకు అందించామని, కానీ వివేక్ పాలనలో అభివృద్ధి కనిపించలేదన్నారు. కుత్బుల్లాపూర్‌లోని ప్రభుత్వ భూములను కేటీఆర్, హరీష్ రావులకు అమ్మించిన ఘనత వివేక్ కే దక్కుతుందని ఆరోపించారు. అలాగే మైనంపల్లి హనుమంతరావు గురించి మాట్లాడే స్థాయి కూడా వివేక్ కు లేదని కూన శ్రీశైలం గౌడ్ వ్యాఖ్యానించారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో 60 రేషన్ షాపులు, 200 మంది అంగన్‌వాడీ టీచర్లు, 200 మంది ఆయాలను ఉద్యోగాల్లో నియమించామని తెలిపారు. అలాగే రాజీవ్ గృహకల్ప, ఇందిరమ్మ ఇళ్ల పథకాల ద్వారా వేలాది కుటుంబాలకు లబ్ధి చేకూర్చడంతో పాటు 25 వేల ఇళ్ల పట్టాలు అందించామని పేర్కొన్నారు. అదేవిధంగా 45 వేల రేషన్ కార్డులు మంజూరు చేయించామని, పేదల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు అమలు చేశామని అన్నారు."నేను చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల వివరాలు ప్రజల ముందు పెట్టడానికి సిద్ధంగా ఉన్నాను. మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన మీరు కుత్బుల్లాపూర్‌కు ఏం చేశారో చెప్పండి. ఎక్కడైనా, ఎప్పుడైనా బహిరంగ చర్చకు నేను సిద్ధం" అని కూన శ్రీశైలం గౌడ్ సవాల్ చేశారు.



## టిఆర్ఎస్ సీనియర్ నాయకులు వరికుప్పల ఆర్ కే భూపాల్ ఆధ్వర్యంలో ఎస్ ఐ ఆర్ పై అవగాహన

నాచారం (వాయిస్ టుడే): సికింద్రాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే పద్మారావు ఆదేశాల మేరకు..ఈనెల 25 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభం కానున్న స్పెషల్ ఇంటెన్స్ రివిజన్ (ఎస్ఐ ఆర్) పై ఆదివారం టిఆర్ఎస్ సీనియర్ నాయకులు వరికుప్పల ఆర్ కే భూపాల్ ఆధ్వర్యంలో మాణికేశ్వరి నగర్ లో అవగాహన కల్పించారు. 2026 సర్ ఎనీమరేషన్ దరఖాస్తులను అందజేసి అందులో పొందుపరిచాల్సిన వివరాలపై ప్రజలకు ఓటర్లకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరి కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ సీనియర్ నాయకులు వరికుప్పల శ్యామ్,వరికుప్పల కృష్ణ,బోదాస్ రాము, బోదాస్ మధు స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా కొండకల్ల శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు

### ముఖ్యఅతిథులుగా హాజరైన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ



కుత్బుల్లాపూర్ జూన్ 22(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొండకల్ల శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు సూరారం గ్రామంలోని విశ్వకర్మ కాలనీలోని వారి నివాసంలో ఘనంగా జరుగగా ఈ వేడుకల కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ముఖ్యఅతిథులుగా హాజరై కొండకల్ల శ్రీనివాస్ రెడ్డితో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....ప్రజాసేవలో మరింత అభివృద్ధి చెందాలని శ్రీనివాస్ రెడ్డిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ, సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, రుద్ర అశోక్, సీనియర్ నాయకులు వారాల వినోద్, కోల శ్రీకాంత్ ముదిరాజ్, సిద్దిక్, నాయకులు, అభిమానులు, మహిళా నాయకురాల్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సికింద్రాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే పద్మారావు ఆదేశాలతో ఎస్ఐఆర్‌పై అవగాహన



నాచారం (వాయిస్ టుడే): సికింద్రాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే పద్మారావు ఆదేశాల మేరకు ఈనెల 25 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభం కానున్న స్పెషల్ ఇంటెన్స్ రివిజన్ (ఎస్ఐ ఆర్) పై ఆదివారం టిఆర్ఎస్ సీనియర్ నాయకురాలు మురారి స్మిత కోటేష్ గౌడ్ ఆధ్వర్యంలో తార్నాక లో ని స్ట్రీట్ నెంబర్ 12,13 లలో విస్తృతంగా ప్రతి ఇల్లు తిరుగుతూ అవగాహన కల్పించారు. 2026 సర్ ఎనీమరేషన్ దరఖాస్తులను అందజేసి అందులో పొందుపరిచాల్సిన వివరాలపై ప్రజలకు ఓటర్లకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరి కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని మురారి స్మిత కోటేష్ గౌడ్ కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# అంబర్పేట్ గోల్నాక డివిజన్ లో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షులు మోతె రోహిత్

హైదరాబాద్, జూన్ 22 (వాయిస్ టూడే): మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడు కృషి చేస్తుందని హనుమంతరావు, ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్అధ్యక్షులు మోత రోహిత్ అన్నారు. గోల్నాక డివిజన్ లో మహిళా సంఘాలకు అధికారులు ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాని గోల్నాక కాంగ్రెస్ నాయకులు అధికారులతో కలిసి మోత రోహిత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మోత రోహిత్ మాట్లాడుతూ మహిళల ఆర్థిక సాధికారత కోసం ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపడుతోందన్నారు. స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేస్తూ మహిళలకు ఉపాధి అవకాశాలు పెంచుతున్నాం. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మహిళలు స్వయం ఉపాధి దిశగా ముందుకు రావడానికి అవసరమైన శిక్షణ, సహాయం అందిస్తాం" అని తెలిపారు. "ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రతి మహిళ సద్వినియోగం చేసుకోవాలి. మహిళల అభివృద్ధి ద్వారానే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుంది" అని అన్నారు. ఈ కార్యక్రమంలోసత్యం గౌడ్ కాలనీవాసులు రాకేష్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# మనందరికి సుప్రీం లీడర్ కేసీఆర్: ఎంపీ వద్దిరాజు



### తెలంగాణ ప్రజలకు కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష

### ఆర్ఎస్ ఘన విజయం సాధించడం, కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి కావడం తథ్యం

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు మనందరికి సుప్రీం లీడర్ అని,ఆయన నాయకత్వమే రాష్ట్రానికి,ప్రజలకు శ్రీరామరక్ష అని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర స్పష్టం చేశారు. ఈ పార్టీలో ముఠాలకు,వర్గాలకు ఏ మాత్రం తావు లేదని,మనమందరం కూడా కేసీఆర్ నాయకత్వాన గులాబీ జెండా కింద పని చేస్తూ ముందుకు సాగుదామన్నారు. ఖమ్మం జిల్లా వైరాలోని కమ్మ వారి కళ్యాణ మండపంలో సోమవారం సభ్యత్వ నమోదు,ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (సర్)పై బీఆర్ఎస్ నియోజకవర్గ స్థాయి అవగాహన సదస్సు జరిగింది. దీనికి ఎంపీ రవిచంద్ర, పార్టీ ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి, ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు, శాసనమండలి సభ్యులు తాతా మధుసూదన్, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ,ఇతర పార్టీలలో మాదిరిగా బీఆర్ఎస్ లో వర్గాలు అనేవి ఉండవని,మనమంతా కూడా మహానేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావుల మార్గ నిర్దేశనంలో పని చేస్తూ ముందుకు సాగాలన్నారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నాయకులు, కార్యకర్తల పనితీరును కేసీఆర్, కేటీఆర్‌లు గమనిస్తుంటారన్నారు. సభలు, సమావేశాలు ఎక్కడ జరుగుతున్నాయో,ఎవరేం పని చేస్తున్నారో, ఏం మాట్లాడుతున్నారో, ఎవరి బలమెంతనో కేసీఆర్, కేటీఆర్ లకు తెలుసని ఎంపీ వద్దిరాజు పేర్కొన్నారు. వారి ముందు ఎవరి ఆటలు సాగవని, సిఫార్సులు,పైరవీలు నడవని, పార్టీని నమ్ముకుని గులాబీ జెండా మోస్తూ కష్టపడి పని వారిని తప్పకుండా గుర్తించి అవకాశాలు,పదవులు ఇస్తారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పోలీసులను అడ్డం పెట్టుకుని పాలన సాగిస్తున్నారని, గులాబీ సైనికులపై అక్రమంగా కేసులు బనాయించి ఇబ్బందులు పెడుతున్నారని ఎంపీ రవిచంద్ర విమర్శించారు. ఆరు నెలల తర్వాత ఆయన మాటల్ని,ఆదేశాలను మంత్రులు,అధికారులు కూడా పట్టించుకోరన్నారు. రెండేళ్లలో జరిగే ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ అద్భుతంగా గెల్చి రాష్ట్రంలో అధికారం చేపట్టడం, కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి కావడం తథ్యమని ఎంపీ రవిచంద్ర ధీమాగా చెప్పారు. అప్పుడు పార్టీ కోసం అంకితభావంతో పని చేసిన వారికి పదవులు రావడం,రాష్ట్రం గొప్పగా అభివృద్ధి చెందడం జరుగుతుందని వివరించారు. ఓటర్ల జాబితా సవరణ సందర్భంగా 18 నిండిన వారందరి ఓట్లను నమోదు చేయించాలని,ఉన్న ఓట్లు గల్లంతు కాకుండా మరింత అప్రమత్తంగా ఉండాలని గులాబీ శ్రేణులకు ఎంపీ వద్దిరాజు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు గుండాల కృష్ణ (ఆర్జేసీ),బొమ్మెర రాంమూర్తి, గిరిబాబు,కృష్ణార్జున్,మనీషా లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా "జై తెలంగాణ జైజై తెలంగాణ","వర్ధిల్లాలి వర్ధిల్లాలి కేసీఆర్ నాయకత్వం వర్ధిల్లాలి","జిందాబాద్ జిందాబాద్ బీఆర్ఎస్ జిందాబాద్","రేవంత్ రెడ్డి పోవాలి-కేసీఆర్ రావాలి"అనే నినాదాలు మిన్నంటాయి.



## మహిళల అభివృద్ధి కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం: బండి రమేష్

కూకట్‌పల్లి, జూన్ 22(వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభివృద్ధి, సాధికారత కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్, టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న "ముఖ్యమంత్రి కానుక -- ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ" కార్యక్రమాన్ని సోమవారం కేపీహెచ్‌బీ కాలనీలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బండి రమేష్ మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం పలు కీలక కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్ వంటి పథకాలను అందుబాటులోకి తీసుకువచ్చిందని తెలిపారు. అలాగే పెట్రోల్ బంకులు, ఆర్టీసీ బస్సుల నిర్వహణలో మహిళలకు ప్రాధాన్యత కల్పిస్తూ ఉపాధి అవకాశాలను విస్తరిస్తోందన్నారు. ప్రతి నియోజకవర్గంలో సుమారు 70 వేల మంది మహిళలకు ముఖ్యమంత్రి కానుకగా ఇందిరమ్మ మహిళా శక్తి చీరలను పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి, పిడికిటి గోపాల్ చౌదరి, కిలారు శ్రీనివాస్, బాబు, రంగమోహన్, రజిత, కల్పన, వాణి, సుజాత, వనజ, జ్యోతి, రజిని, మైఖేల్, బాబ్జి, రమణ, వాసు, బొచ్చు మల్లి, తమ్మినేని ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## విశ్వబ్రాహ్మణ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్ల అశోక్ చారీ 69వ జన్మదిన వేడుకలు ఘనంగా

కూకట్‌పల్లి, జూన్ 22(వాయిస్ టుడే): కూకట్‌పల్లి నియోజకవర్గం మూసాపేట్ డివిజన్ పరిధిలోని భగత్ సింగ్ స్ట్రీట్‌లో విశ్వబ్రాహ్మణ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్ల అశోక్ చారీ 69వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, సామాజిక కార్యకర్తలు, స్నేహితులు కలిసి అశోక్ చారీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో దీర్ఘాయుష్షు కలగాలని ఆకాంక్షించారు. అనంతరం కేక్ కట్ చేసి వేడుకలను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీరచారీ, రాకేష్ చారీ, రవి చారీ, వేణు చారీ, వడ్ల శ్రీనివాస్ చారీ, డి. శ్రీనివాస్ చారీ, బి. రాజు చారీ, కృష్ణమాచారీ, బాలరాజు గౌడ్, రాజు గౌడ్, రాచమల్ల శేఖర్ గౌడ్, రాకేష్ పటేల్, రాజేందర్, యాదయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాల్గొన్న వారు మాట్లాడుతూ సమాజ సేవలో అశోక్ చారీ మరింత ముందుకు సాగాలని, విశ్వబ్రాహ్మణుల అభ్యున్నతికి ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు.

## ఫాదర్స్ డే సందర్భంగా చిన్నారులకు బట్టలు పండ్లు పంపిణీ చేసిన తెలంగాణ హ్యూమన్ రైట్స్ చైర్ పర్సన్ వ్యాసభట్టు శ్రీవాణి





హైదరాబాద్, జూన్ 22: ఫాదర్స్ డే సందర్భంగా తెలంగాణ హ్యూమన్ రైట్స్ జస్టిస్ ఫోరం చైర్ పర్సన్ వ్యాసభట్టు శ్రీవాణి ఆధ్వర్యంలో నిర్వహించిన సేవా కార్యక్రమంలో చిన్నారులకు బట్టలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తండ్రి కుటుంబానికి వెన్నుముక లాంటి వారని, వారి త్యాగాలను గుర్తు చేసుకుంటూ సమాజంలోని నిరుపేద చిన్నారులకు సహాయం చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు సామాజిక కార్యకర్తలు హ్యూమన్ రైట్స్ సభ్యులు పాల్గొని చిన్నారులతో ఆప్యాయంగా గడిపారు. పిల్లలకు నూతన వస్త్రాలు పండ్లు అందజేసి వారి ముఖంలో చిరునవ్వులు నింపారు. సమాజంలో ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమంలో భాగస్వాములు కావాలని, అవసరమైన వారికి చేయూతను అందించాలని ఈ సందర్భంగా శ్రీవాణి అన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## పాతపద్ధతిలోనే ఫీజు రియంబర్స్ మెంట్ అమలు చేయాలి

### బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం



హైదరాబాద్, జూన్ 22: విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కాచిగూడలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఎత్తివేయాలని కుట్ర చేస్తోందని, అందులో భాగంగానే జీఓ 7ను రద్దు చేసినట్టే చేసి 8,9 జీవోలను తెచ్చి బీసీలకు ఉరితాడు బిగించిందని ఆయన ఆరోపించారు. గత నాలుగేళ్లుగా ఫీజుల బకాయిలు ఇవ్వకుండా ప్రభుత్వం బీసీ విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే ఫీజుల బకాయిలు విడుదల చేయకపోతే సీఎం, మంత్రుల పర్యటనలను అడ్డుకుంటామని ఆయన హెచ్చరించారు. 14 లక్షల మంది విద్యార్థులకు రావలసిన 7వేల కోట్ల ఫీజుల బకాయిలు విడుదల చేయాలని గత రెండు సంవత్సరాలుగా శాంతియుతంగా దీక్షలు, ధర్నాలు చేపట్టిన రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోడం విచారకరమని అన్నారు.



## ఒలింపిక్ స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి

### ఒలింపిక్ అసోసియేషన్ వరంగల్ జిల్లా ఈసీ సభ్యుడు దుబ్బ రాము

హనుమకొండ, జూన్ 22: అంతర్జాతీయ ఒలింపిక్ దినోత్సవం సందర్భంగా యువత ఒలింపిక్ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని క్రీడల్లో రాణించాలని ఒలింపిక్ అసోసియేషన్ వరంగల్ జిల్లా ఈసీ సభ్యుడు, ఫెన్సింగ్ క్రీడా అసోసియేషన్ జిల్లా కార్యదర్శి దుబ్బ రాము పిలుపునిచ్చారు. జూన్ 23న జరుపుకునే అంతర్జాతీయ ఒలింపిక్ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా ఉన్న క్రీడాకారులు, దుబ్బ రాము శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒలింపిక్ ఉద్యమం ప్రపంచ దేశాల మధ్య స్నేహం, శాంతి, సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలుస్తోందన్నారు. క్రీడలు వ్యక్తిత్వ వికాసానికి, క్రమశిక్షణకు, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి దోహదపడతాయని పేర్కొన్నారు. యువత క్రీడలను కెరీర్‌గా ఎంచుకుని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. ఒలింపిక్ స్ఫూర్తితో క్రీడాకారులు పట్టుదల, అంకితభావం, కఠోర శ్రమతో ముందుకు సాగితే ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని అన్నారు. క్రీడా రంగ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చిన ఆయన, వరంగల్ జిల్లా నుంచి మరింత మంది క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చాటాలని, క్రీడలు వ్యక్తిత్వ వికాసానికి, క్రమశిక్షణకు, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి దోహదపడతాయని దుబ్బ రాము ఆకాంక్షించారు.

## మురుగునీటి సమస్యపై కమీషనర్‌కు వినతిపత్రం




నాగారం, జూన్ 22:-(వాయిస్ టుడే): కీసర అతి పురాతన శివాలయం పరిసర ప్రాంతాలలో మురుగునీరు అధికంగా నిల్వ ఉండటంతో ఆలయానికి వచ్చే భక్తులు, చుట్టూ పక్కల నివాసితులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మురుగునీటి కారణంగా దోమల బెడద పెరిగి, దుర్వాసన వ్యాపిస్తూ ప్రజలు అనారోగ్యానికి గురైతున్నారని, స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పారిశుధ్య చర్యలు చేపట్టాలని కీసర మాజీ వార్డ్ సభ్యుడు బి కృష్ణారెడ్డి సోమవారం ప్రజావాణిలో డిప్యూటీ కమీషనర్ కు వినతిపత్రం అందజేసారు.

## కీసర ఔటర్ రింగ్ రోడ్డుపై రోడ్డు ప్రమాదం, ఇద్దరికి తీవ్ర గాయాలు



నాగారం, జూన్ 22:-(వాయిస్ టుడే) : మేడ్చల్ జిల్లా కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో ఔటర్ రింగ్ రోడ్డు పై డివైడర్ ను ఢీ కొట్టిన ఇన్నోవా కార్. ఇన్నోవా డ్రైవర్ నిద్రపోవడంతో డివైడర్ ను ఢీ కొట్టి ఎదురుగా వస్తున్న మరో కారును ఢీ కొట్టిన ఇన్నోవా కార్ కారులో ఉన్న ఇద్దరికి తీవ్ర గాయాలు, ప్రమాదానికి గురైన కార్ నారపల్లి ప్రాంతానికి చెందిన మండల శ్రీకాంత్ దిగా గుర్తించారు, మేడ్చల్ నుండి ఘట్కేసర్ వైపు వస్తున్న క్రమంలో ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసే దర్యాప్తు చేస్తున్నారు.

## కీసరలో బాలుడి హత్య... తల్లి, ప్రియుడు అరెస్ట్



నాగారం, జూన్ 22:-(వాయిస్ టుడే): కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో రెండేళ్ళ బాలుడు హత్య కేసును పోలీసులు ఛేదించారు. సోమవారం వారు కీసర పోలీసులు వివరాలు వెళ్ళడించారు. బాలుడి తల్లి రంగా జ్యోతి, ఆమెతో వివాహేతర సంబంధం ఉన్న మొగిళ్ల నవీన్ ను అరెస్ట్ చేశారు. వీరికి బాలుడు అడ్డుగా ఉన్నాడని భావించి, హత్య చేసినట్లు దర్యాప్తులో తెలిందని, సిసి కెమెరా ఫుటేజ్, సాంకేతిక ఆధారాల ఆధారంగా కేసును ఛేదించిన పోలీసులు తదుపరి విచారణ కొనసాగిస్తున్నట్లు ఎసీపి చక్రపాణి తెలిపారు.



## నాగారం డివిజన్‌ను రెండుగా విభజించాలని ఎంఎంసి కమీషనర్‌కు బిజెపి వినతిపత్రం

నాగారం, జూన్ 22:-(వాయిస్ టుడే): నాగారం డివిజన్ బీజేపీ అధ్యక్షులు కొండబోయిన నాగరాజ్ యాదవ్ ఆధ్వర్యంలో నాగారం డివిజన్‌ను రెండు డివిజన్లుగా విభజించాలని కోరుతూ మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణ రెడ్డికి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ జడ్పీటీసీ మునుగంటి సురేష్ మాట్లాడుతూ, నాగారం డివిజన్ నంబర్--5 లో సుమారు 70 వేల నుంచి 80 వేల వరకు ఓటర్లు ఉండటంతో పాటు డివిజన్ విస్తీర్ణం 10 నుంచి 15 కిలోమీటర్ల వరకు విస్తరించి ఉందని తెలిపారు. నాగారం, రాంపల్లి, కరీంగూడ, గోధుమకుంట, రాంపల్లి దాయరా, బోగారం గ్రామాలు మరియు రెండు హామ్లెట్లు ఈ డివిజన్ పరిధిలో ఉండటంతో పరిపాలనా పరంగా, అధికారుల క్షేత్రస్థాయి పర్యవేక్షణలో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. రాంపల్లిని కేంద్రంగా చేసుకుని రాంపల్లి, కరీంగూడ, గోధుమకుంట, రాంపల్లి దాయరా, బోగారం గ్రామాలను కలిపి ప్రత్యేక డివిజన్ ఏర్పాటు చేయాలని కోరారు. క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన చేసి రాంపల్లిని ప్రత్యేక డివిజన్‌గా ప్రకటిస్తే పరిపాలన మరింత సులభతరం అవుతుందని అభిప్రాయపడ్డారు. అదేవిధంగా, శ్రీరాములవారి పాదాలు నిలిచిన పవిత్ర క్షేత్రంగా రాంపల్లి ప్రాంతం చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాధాన్యత కలిగి ఉందని పేర్కొంటూ, ఆ విశిష్టతను పరిరక్షించే విధంగా "రాంపల్లి డివిజన్"ను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల అభివృద్ధి, పరిపాలనా సౌలభ్యం దృష్ట్యా ఈ ప్రతిపాదనను ప్రభుత్వం, సంబంధిత అధికారులు సానుకూలంగా పరిశీలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బుధవరం లక్ష్మి, మాజీ అధ్యక్షులు బుధవరం వేణుగోపాల్, డివిజన్ ప్రధాన కార్యదర్శులు మామిడి జంగా రెడ్డి, పోతంశెట్టి వెంకటేశ్వరరావు, ఏనుగు మహేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఎలసాని నాగరాజ్ యాదవ్, కార్యదర్శి సురేందర్ రెడ్డి, జెమ్మల్ల మధు గౌడ్, విజయలక్ష్మి, చందు తదితరులు పాల్గొన్నారు.

## SIR ప్రక్రియలో విస్తృతంగా నమోదు చేసిన మురారి స్మిత కోటేష్ గౌడ్



నాచారం (వాయిస్ టుడే): సికింద్రాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి. పద్మారావు గౌడ్ మార్గదర్శకత్వంలో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకురాలు మురారి స్మిత కోటేష్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక సత్వర పునశ్చరణ (SIR) ప్రక్రియలో విస్తృతంగా తార్నాక డివిజన్ ప్రాంతంలోని సోమవారం రైస్ మిల్ లేన్ సమీపంలో ఇంటింటికీ వెళ్లి, ఓటరు గుర్తింపు వివరాలను ధృవీకరించి, నివాసితులకు వారి ఓటరు సమాచారాన్ని నమోదు చేసుకోవడానికి స్థానికులకు నమోదు ప్రక్రియపై వివరించారు





# మెదక్‌లో ఘనంగా శ్రీ మాత నల్ల పోచమ్మ 20వ బోనాల మహోత్సవాలు

## అమ్మను తలచి బోనాలు సమర్పించిన భక్తజనం -- మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో వైభవోపేత వేడుకలు



మెదక్, జూన్ 22 (వాయిస్ టుడే): అమ్మా బెల్లెల్లినాదో.. నాయనా.. తల్లీ బెల్లెల్లినాదో.. అంటూ భక్తి పారవశ్యంలో జిల్లా కేంద్రమైన మెదక్ పట్టణం ఆదివారం బోనాల సంబరాలతో కళకళలాడింది. మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ మాత నల్ల పోచమ్మ 20వ వార్షిక బోనాల మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. వేలాది మంది భక్తులు పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని నవాపేట, పెద్దబజార్, న్యూమార్కెట్, పిట్లంబేస్, బార హిమామ్, ఫతేనగర్, గాంధీనగర్, దాయర, హౌసింగ్ బోర్డు, ఇందిరా కాలనీ, మిలిటరీ కాలనీ, సుభాష్‌నగర్, జమ్మికుంట, అజంపుర, సాయినగర్, వెంకట్రావునగర్, కొలిగడ్డ తదితర ప్రాంతాల నుంచి మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో బోనాలు ఎత్తుకొని భారీ ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు.

డప్పుల దరువులు, పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలు, పులివేషాలు, కాంతరాలు, సాంస్కృతిక ప్రదర్శనలు, ఫుల్ బ్యాండ్ మేళాలు, డీజే సౌండ్లతో మెదక్ వీధులు మారుమోగాయి. రాందాస్ చౌరస్తా నుంచి ప్రారంభమైన ఊరేగింపు ప్రధాన వీధుల గుండా సాగి నల్ల పోచమ్మ దేవాలయానికి చేరుకొని ప్రత్యేక పూజల అనంతరం బోనాల సమర్పణతో ముగిసింది. ఈ సందర్భంగా ఆలయ పరిసరాలను విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించగా, భక్తులకు అన్నదాన కార్యక్రమాలు, చల్లని పానీయాల పంపిణీ నిర్వహించారు. చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు, యువత కళారూపాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భక్తుల జైజై ధ్వానాలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది.

### ప్రముఖుల హాజరు

ఈ వేడుకల్లో ఆంధ్రా కాపునాడు నాయకురాలు వంగవీటి ఆశాకిరణ్, గ్లోబల్ మున్నూరు కాపు అసోసియేషన్ ఫౌండర్ మెంబర్ రజనీకాంత్ సంఘాని, పటేల్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండా దేవయ్య పాల్గొని బోనం ఎత్తుకొని అమ్మవారిని దర్శించుకున్నారు. యువతతో కలిసి నృత్యం చేస్తూ ఉత్సాహాన్ని నింపారు. అలాగే మున్నూరు కాపు జర్నలిస్టు ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు కొత్త లక్ష్మణ్ పటేల్, మాజీ మున్సిపల్ చైర్మన్లు బట్టి జగపతి, చల్లా నరేందర్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు దొంత నరేందర్, పటేల్ సంఘం జనరల్ సెక్రటరీ జేవీఆర్, గ్రేటర్ అధ్యక్షుడు ఆర్.వి. మహేందర్, జిల్లా అధ్యక్షుడు బట్టి ఉదయ్‌కుమార్, సీనియర్ జర్నలిస్టులు కామిటి కృష్ణ, వీర్ కుమార్, రాయల్ ఈశ్వర్, ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, సంఘ నాయకులు, యువకులు పెద్ద సంఖ్యలో హాజరై ఉత్సవాలను విజయవంతం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మెదక్ పోలీసులు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయగా, బోనాల ఉత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య విజయవంతంగా ముగిశాయి. ఈ వేడుకలు మెదక్ పట్టణ సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలిచాయని స్థానికులు పేర్కొన్నారు. భక్తుల భాగస్వామ్యంతో, సంప్రదాయ కళారూపాల ప్రదర్శనలతో ఈ బోనాల ఉత్సవాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.









# హుస్నాబాద్ శాతవాహన ఇంజినీరింగ్ కళాశాలకి బాలుర, బాలికల హాస్టళ్ల నిర్మాణానికి ఈసి ఆమోదం

## ఇంజనీరింగ్ కళాశాల అభివృద్ధికి కీలక నిర్ణయం – ఉపకులపతి ఆచార్య ఉమేశ్



కరీంనగర్: ఉమ్మడి కరీంనగర్ జిల్లా హుస్నాబాద్‌లోని శాతవాహన విశ్వవిద్యాలయ ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థుల వసతి గృహాల సౌకర్యాల కల్పనకు కీలక అడుగు పడింది. శాతవాహన విశ్వవిద్యాలయం 86వ కార్యనిర్వాహక మండలి సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు, ఇంజినీరింగ్ కళాశాలలో బాలుర, బాలికల హాస్టల్ నిర్మాణ పనులకు అధికారికంగా మొదలుకానున్నాయని ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్ తెలిపారు. ప్రతి హాస్టల్ నిర్మాణానికి రూ.7.28 కోట్ల అంచనా వ్యయంతో రెండు బాల, బాలికల వసతి గృహ నిర్మాణానికి మొత్తం 14.56 కోట్లు అంచనా వ్యయం తో పనులను చేపట్టాలని నిర్ణయించి, నిర్మాణ బాధ్యతలను తెలంగాణ స్టేట్ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (౧+జుఔ×ణజ) కు అప్పగించారు. హుస్నాబాద్ మండలం ఉమ్మాపూర్ గ్రామ పరిధిలోని సర్వే నెం.132/1లో ఉన్న 36 ఎకరాల ప్రభుత్వ భూమిలో వసతి గృహాల నిర్మాణం చేపట్టనున్నారు. ప్రణాళిక, డిజైనింగ్, నిర్మాణ పర్యవేక్షణ, ఈ–టెండర్ ప్రక్రియ నిర్వహణతో పాటు పనులను వేగవంతంగా ప్రారంభించాలని సంబంధిత అధికారులను ఆచార్య ఉమేశ్ ఆదేశించారు. ఈ నిర్మాణాలకు అవసరమైన నిధులను తెలంగాణ ప్రభుత్వం దశలవారీగా విడుదల చేయనుందని, పనులను 2027 జూన్ 30 గడువు నాటికి పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ హాస్టళ్ల నిర్మాణం పూర్తయితే హుస్నాబాద్ ఇంజినీరింగ్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన వసతి సౌకర్యాలు అందుబాటులోకి రావడంతో పాటు, గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు ఉన్నత విద్యాభ్యాసం మరింత సులభతరం కానుందని వసతి గృహ నిర్మాణాలకు నిధులు మంజూరు కావడం పట్ల స్థానిక ప్రజాప్రతినిధి, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమాత్యులు పొన్నం ప్రభాకర్ కి ధన్యవాదాలు తెలిపారు.

# మధ్యాహ్న భోజన నిర్వహణలో మెనూ పాటించాలి

తొర్రూరు, జూన్ 22 వాయిస్ టుడే : మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, మధ్యాహ్న భోజన నిర్వాహకులకు సోమవారం శిక్షణ కార్యక్రమం మండల విద్యాశాఖ అధికారి మహంకాళి బుచ్చయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన ప్రధానోపాధ్యాయులను మధ్యాహ్న భోజన నిర్వాహకులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన విధంగా మధ్యాహ్న భోజనం మెనూ పాటించాలని, పరిశుభ్రమైన పరిసరాలలో సుచికరంగా, రుచికరంగా మధ్యాహ్న భోజనం వండి విద్యార్థులకు ప్రేమతో వడ్డించాలని కోరారు. ప్రతినెల మొదటి వారంలోనే మధ్యాహ్న భోజన బిల్లులు నిర్వాహకులకు అందేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. తాజా కూరగాయలను మాత్రమే వంటకు ఉపయోగించాలని, వంటగది పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, శుద్ధమైన నీటితోనే బియ్యం కూరగాయలను శుభ్రపరచాలని తెలియజేశారు. వారానికి మూడు రోజులు కోడిగుడ్లు మూడు రోజులు రాగి జావా తప్పనిసరిగా వడ్డించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు జెల్ల లక్ష్మీనారాయణ, పోగు శ్రీనుబాబు, హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు బి వెంకటేశ్వరరావు మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు, మధ్యాహ్న భోజన నిర్వాహకులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.ం



# ఎంవీఐ వెంకన్నకు ఘన నివాళులు

**రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఎంవీఐ వెంకన్న**

**కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి, పీసీసీ చీఫ్,ప్రజాప్రతినిధులు,అధికారులు**

**ఘటనపై విచారణకు జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ చంద్రశేఖర్**

**మృతుడి కుటుంబానికి ప్రభుత్వం అన్నివిధాలా అండగా ఉంటుందని హామీ**

**రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్**

హనుమకొండ,వాయిస్ టుడే: భూపాలపల్లిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రవాణా శాఖ ఎంవీఐ వెంకన్న పార్థివ దేహానికి హనుమకొండలోని వారి నివాసంలో రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,ఎంపీ కడియం కావ్య,ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి,కే.ఆర్ నాగరాజు,కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామి రెడ్డి,హనుమకొండ,వరంగల్ జిల్లాల కలెక్టర్లు తదితరులు నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ భూపాలపల్లిలో విధులు నిర్వహిస్తున్న సమయంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎంవీఐ వెంకన్న మృతి చెందడం బాధాకరమని పేర్కొన్నారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపేందుకు ప్రభుత్వం జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ చంద్రశేఖర్‌ను విచారణ అధికారిగా నియమించిందన్నారు. మృతుడి కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చిన మంత్రి,రాష్ట్ర వ్యాప్తంగా రవాణా నిబంధనల అమలులో కఠిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై ఎన్‌ఫోర్స్‌మెంట్‌ను మరింత పెంచామని చెప్పారు. శవ రాజకీయాలు చేసే సమయం కాదని..ఈ ఘటనను ప్రభుత్వం అత్యంత సీరియస్‌గా తీసుకుందని స్పష్టం చేశారు. అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామని,ఎవరికి ఏవైనా అనుమానాలు ఉంటే విచారణ కమిటీ ముందు వివరాలు అందించవచ్చని సూచించారు. రవాణా శాఖ చెక్‌పోస్టులను ఎత్తివేసి ప్రత్యేక స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేశామని, వాహనాల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామని మంత్రి తెలిపారు. ఓవర్‌లోడ్,అక్రమ రవాణాపై ఇప్పటికే ఎన్‌ఫోర్స్ మెంట్‌ను మరింత బలోపేతం చేసినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు.

# అర్హుల పేర్లు పోకుండా జాగ్రత్త పడాలి





## ఎస్ఐఆర్ ప్రక్రియ పారదర్శకంగా జరగాలి

ఝరాసంగం, జూన్22 (వాయిస్ టుడే): జహీరాబాద్ ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ 2026 ప్రక్రియలో అర్హులైన ఏ ఒక్కరి పేరు గల్లంతు కాకుండా జాగ్రత్త పడాలని, ఈ ప్రక్రియ అత్యంత పారదర్శకంగా జరగాలని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం జహీరాబాద్ పట్టణంలోని ఫ్రెండ్స్ ఫంక్షన్ హాల్‌లో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బూత్ లెవెల్ ఏజెంట్లకు ఈ ప్రక్రియపై ప్రత్యేక అవగాహన, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐసీసీ కార్యదర్శి, తెలంగాణ ఇన్‌ఛార్జ్ శ్రీ సచిన్ సావంత్, పార్లమెంట్ సభ్యులు సురేష్‌కుమార్ శేట్కార్, డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి, వక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేని గార్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యానికి ఓటు హక్కు మూలస్తంభమని, ప్రతి ఓటరు తమ ఓటు హక్కుపై అవగాహన పెంపొందించే దిశగా బూత్ లెవెల్ ఏజెంట్లు విశేషంగా కృషి చేయాలని సూచించారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఉద్దేశాన్ని, ప్రాముఖ్యతను ప్రజలకు వివరించి, ఈ విధానాలపై ఉన్న అపోహలను పూర్తిగా తొలగించాలన్నారు. అర్హులైన ప్రతి పౌరుడు ఓటరుగా నమోదయ్యేలా ఏజెంట్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఓటర్ల జాబితాలో ఉన్న తప్పులను గుర్తించి సవరణలు చేపట్టడంతో పాటు, అర్హుల పేర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ తొలగింపునకు గురికాకుండా చూడాల్సిన బాధ్యత వారిపైనే ఉందన్నారు. ఓటర్ల జాబితా పారదర్శకంగా, ఖచ్చితంగా ఉండేందుకు ఎన్నికల సంఘం చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో బూత్ లెవెల్ ఏజెంట్ల పాత్ర ఎంతో కీలకమని వారు స్పష్టం చేశారు. ఈ ప్రతిష్టాత్మక సమావేశంలో తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ ఎన్. గిరిధర్ రెడ్డి, జహీరాబాద్ అసెంబ్లీ ఇన్‌ఛార్జ్ చంద్రశేఖర్, రాష్ట్ర సీనియర్ నాయకులు డా. సిద్దం ఉజ్వల్ రెడ్డి, మాజీ టీజీఐడీసీ చైర్మన్ మహ్మద్ తన్వీర్, ఎస్ఐఆర్ కో–ఆర్డినేటర్ మహ్మద్ గౌస్, ఆత్మ కమిటీ చైర్మన్ రాంలింగారెడ్డి, సీడీసీ చైర్మన్ ముబీన్, జహీరాబాద్ ఒ కోహీర్ మున్సిపల్ చైర్మన్లు యూనూస్, అశోక్ గార్లు పాల్గొన్నారు.వీరితో పాటు జహీరాబాద్ నియోజకవర్గ మండల కాంగ్రెస్ ఒ టౌన్ అధ్యక్షులు పి. నర్సింహారెడ్డి, భాస్కర్‌రెడ్డి, నరేష్ గౌడ్, మల్లన్న పాటిల్, ఉదయ్ శంకర్ పాటిల్, ముజఫర్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు నాగిరెడ్డి, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, హన్మంతరావు పాటిల్, కండెం నర్సింహులు, శ్రీకాంత్ రెడ్డి, ఖాజామియా, కుతుబోద్దిన్, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలనలో ప్రజలు ఇబ్బందులు

## కార్యకర్తల అభివృద్ధే లక్ష్యం..

## పంటల కొనుగోళ్ల విషయంలో రైతులకు అన్యాయం

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

## వర్ధన్నపేటలో బీఆర్ఎస్ పార్టీ SIRపై శిక్షణా తరగతులు

## హాజరైన ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు



కాజీపేట, (వాయిస్ టుడే) : పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో సంక్షేమం కొనసాగిందని, రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలనలో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) అన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గం మడికొండలోని సత్యసాయి కన్వెన్షన్‌లో మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ SIR ప్రక్రియ,డిజిటల్ సభ్యత్వ నమోదు (మెంబర్‌షిప్) మరియు సోషల్ మీడియాపై నిర్వహించిన శిక్షణా తరగతులు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో సంక్షోభ పరిస్థితులు ఏర్పడ్డాయని విమర్శించారు. పంటల కొనుగోళ్ల విషయంలో రైతులకు అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. ఒకప్పుడు కేంద్ర ప్రభుత్వ విధానాలను విమర్శించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రస్తుతం అదే విధానాలను అనుసరిస్తున్నారని పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తల అభివృద్ధే లక్ష్యంగా వచ్చే ఐదేళ్లు పనిచేసే బాధ్యతను తాను తీసుకుంటానని స్పష్టం చేశారు. పార్టీ కార్యకర్తలు, నాయకులను వేధించే వారిని వదిలిపెట్టబోమని హెచ్చరించారు.

మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి డిజిటల్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతి నాయకుడు, కార్యకర్త బాధ్యతగా తీసుకొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే SIR ప్రక్రియపై ప్రజలకు సరైన అవగాహన కల్పించి, ప్రతి అర్హుడికి న్యాయం జరిగేలా కృషి చేయాలని సూచించారు. గ్రామస్థాయిలో ప్రజలతో మమేకమై పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్ రెడ్డి,పాడి కౌశిక్ రెడ్డి,ఎమ్మెల్సీలు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి,దేశపతి శ్రీనివాస్,మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ్ భాస్కర్,డాక్టర్ తాటికొండ రాజయ్య,పెద్ది సుదర్శన్ రెడ్డి,గండ్ర వెంకటరమణ రెడ్డి,మాజీ కార్పొరేషన్ చైర్మన్లు సతీష్ రెడ్డి,వాసుదేవ రెడ్డి,మాజీ జడ్పీ చైర్మన్ సుధీర్ బాబు,బీఆర్ఎస్ నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి,లలిత యాదవ్ తదితరులు,ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చిగురుమామిడి కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా అందే సురేష్ నియామకం

## శాలువా కప్పి అభినందించిన మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి



చిగురుమామిడి, జూన్ 22 (వాయిస్ ఆఫ్ ప్రజలు): కాంగ్రెస్ పార్టీ చిగురుమామిడి మండల అధ్యక్షుడిగా ఇందుర్తి గ్రామానికి చెందిన యువ నాయకుడు అందే సురేష్ నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సోమవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. పార్టీ పట్ల నిబద్ధత, క్రమశిక్షణతో కూడిన సేవలను గుర్తిస్తూ అధిష్ఠానం ఈ బాధ్యతలను అప్పగించడం స్థానిక కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది.

మండల అధ్యక్షుడిగా నియామకమైన అనంతరం అందే సురేష్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీలో నిజాయితీగా, అంకితభావంతో పనిచేసే ప్రతి కార్యకర్తకు సముచిత గుర్తింపు లభిస్తుందనే విషయాన్ని తన నియామకం మరోసారి స్పష్టం చేసిందన్నారు. తనపై విశ్వాసం ఉంచి కీలక బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మేడిపల్లి సత్యంకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంతో పాటు అర్హులైన ప్రతి కుటుంబం ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను పొందేలా కృషి చేస్తానని తెలిపారు. పార్టీ బలోపేతంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. అనంతరం అందే సురేష్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి శాలువా కప్పి సురేష్‌ను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కంది తిరుపతిరెడ్డి మాట్లాడుతూ, గత ఎనిమిదేళ్లపాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా తనకు అండగా నిలిచిన కార్యకర్తలు, నాయకులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. పార్టీ అభివృద్ధి కోసం కలిసి పనిచేసిన ప్రతి ఒక్కరి సహకారం మరువలేనిదని పేర్కొన్నారు. కొత్త అధ్యక్షుడు అందే సురేష్ నాయకత్వంలో మండలంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. కొత్త నాయకత్వానికి పార్టీ శ్రేణుల నుంచి విశేష స్పందన లభిస్తుండగా, మండలంలో కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాలు మరింత వేగం పుంజుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోయిని వేణుగోపాల్, గ్రామ శాఖ అధ్యక్షుడు ఎలగందుల లక్ష్మణ్, ఠాకూర్ రానా ప్రతాప్ సింగ్, వర్కోలు సంతోష్ కుమార్, కక్కెర్ల వెంకటేశం గౌడ్, పొన్నం ప్రశాంత్, ఎనగందుల శివకుమార్, కొమ్ము సందీప్, చేన్నవేణి మల్లయ్య యాదవ్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని అందే సురేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# వ్యక్తిగత ఆరోపణలు మానుకుని హామీల అమలుపై దృష్టి పెట్టాలి

## టిఆర్ఎస్ వరంగల్, హనుమకొండ జిల్లాల ఇన్చార్జి లయన్ డాక్టర్ నడిపెల్లి వెంకటేశ్వర్ రావు



హనుమకొండ, జూన్ 22: టీఆర్ఎస్ పార్టీపై కాంగ్రెస్ నాయకులు చేస్తున్న నిరాధార ఆరోపణలను వెంటనే మానుకొని, ప్రజా సమస్యలు, ఎన్నికల హామీల అమలుపై సమాధానం చెప్పాల్సిన కాంగ్రెస్ నేతలు వ్యక్తిగత విమర్శలు, రాజకీయ దుష్ప్రచారాలకు పాల్పడడం సరికాదని టీఆర్ఎస్ వరంగల్, హనుమకొండ జిల్లాల ఇన్‌చార్జి లయన్ డాక్టర్ నడిపెల్లి వెంకటేశ్వర్ రావు కాంగ్రెస్ నేతలపై ధ్వజమెత్తారు. సోమవారం హనుమకొండ బాల సముద్రంలోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టిఆర్ఎస్ జిల్లా ఇంచార్జ్ లయన్ డాక్టర్ నడిపెల్లి వెంకటేశ్వర్ రావు మాట్లాడారు. ప్రజా సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలు, పార్టీ చేపట్టిన ధర్నాలు, జెండా గద్దెల నిర్మాణం వంటి అంశాలపై స్పందిస్తున్న టీఆర్ఎస్ నాయకత్వంపై కాంగ్రెస్ నేతలు వ్యక్తిగత విమర్శలకు దిగడం సరైంది కాదన్నారు. రాజకీయాల్లో వ్యక్తిగత దూషణలకు బదులుగా ప్రజా సమస్యలు, ప్రభుత్వ పనితీరు, హామీల అమలుపై చర్చ జరగాలని సూచించారు.

వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ, ప్రజాప్రతినిధులు తమ హోదాకు తగిన విధంగా వ్యవహరించాలని, అనుచిత వ్యాఖ్యలను నివారించాలని హెచ్చరించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సమాధానం చెప్పాల్సిన ప్రభుత్వం విమర్శలను పక్కదారి పట్టించేందుకు వ్యక్తిగత ఆరోపణలకు దిగుతోందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇచ్చిందని, అయితే ఇప్పటివరకు వాటిలో చాలా వరకు అమలు కాలేదని పేర్కొన్నారు. ప్రతిపక్షంగా ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించడం తమ బాధ్యత అని, ప్రజా ప్రయోజనాల కోసం పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ముఖ్యంగా వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో వరద ముప్పు ప్రాంతాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కీలక నగరంగా ఉన్న వరంగల్‌లో మౌలిక సదుపాయాల అభివృద్ధి, డ్రైనేజీ వ్యవస్థ బలోపేతం, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు.

### వరంగల్ అభివృద్ధి ఎక్కడ?: పర్లపల్లి శ్రీశైలం

వరంగల్ నగర అభివృద్ధికి సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుపై ప్రజలకు సమాధానం చెప్పాలని టీఆర్ఎస్ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ పర్లపల్లి శ్రీశైలం డిమాండ్ చేశారు. వరంగల్ మాస్టర్ ప్లాన్, తాగునీటి సమస్య పరిష్కారం, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీలో స్థానిక యువతకు ఉద్యోగాల కల్పన వంటి కీలక అంశాలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని కోరారు. దేవాదుల ప్రాజెక్టు ద్వారా వరంగల్‌కు తాగునీరు అందిస్తామని చెప్పిన హామీ నెరవేరలేదని విమర్శించారు. కాజీపేట కోచ్ ఫ్యాక్టరీలో స్థానికులకు 90% ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేసిన ఆయన, జిల్లాలో ఇసుక అక్రమ రవాణా, పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ప్రజా సమస్యలపై టీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల కవిత చేస్తున్న పోరాటాలకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని పేర్కొన్నారు.

### కవితకు క్షమాపణ చెప్పాలి.. లేకపోతే కాంగ్రెస్‌ను వెంటాడుతాం: చిలక ప్రవీణ్

టీఆర్ఎస్ స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి చిలక ప్రవీణ్ కాంగ్రెస్ నేతలపై తీవ్ర విమర్శలు చేశారు. మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన, టీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల కవితపై కాంగ్రెస్ నాయకులు చేసిన వ్యాఖ్యలు అనుచితమని ఆరోపించారు. మహిళా నాయకురాలిపై అవమానకర వ్యాఖ్యలు చేసిన వారితో వెంటనే క్షమాపణ చెప్పించాలని డిమాండ్ చేశారు. వరంగల్ డిక్లరేషన్‌లో ప్రకటించిన ఆరు గ్యారంటీలు, రూ.2 లక్షల రుణమాఫీ సహా ఎన్నికల హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. వర్షాకాలం నేపథ్యంలో వరంగల్ నగరానికి సంబంధించిన మాస్టర్ ప్లాన్, వరద నివారణ చర్యలు, అభివృద్ధి పనులపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని కోరారు. ప్రజా సమస్యలను పక్కనబెట్టి వ్యక్తిగత విమర్శలకు దిగడం సరికాదని పేర్కొన్న చిలక ప్రవీణ్, కాంగ్రెస్ నాయకులు తమ వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని రాజకీయ మర్యాదలు పాటించాలని సూచించారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై దృష్టి సారించాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో టిఆర్ఎస్ రాష్ట్ర, జిల్లా నాయకులు సొల్తి కిషోర్, బోడ అనిల్ నాయక్, ఎలుగేటి రవికుమార్, బండారి సుమన్, లలితా కుమారి, రమాదేవి, ప్రశాంత్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లతో శాశ్వత నివాసాలు

## - ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ



కరీంనగర్: సొంత ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా శాశ్వత నివాసాలు కల్పిస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. సోమవారం బెజ్జంకి మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మండలానికి చెందిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు పత్రాలను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజలకు గృహ సదుపాయం కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రతి అర్హ కుటుంబానికి సొంత ఇంటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిరుపేద కుటుంబాలు శాశ్వత నివాసాలు పొందే అవకాశం కలుగుతుందని చెప్పారు. పేద ప్రజలకు గృహ సదుపాయం కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. గతంలో ఎన్నో కుటుంబాలు సొంత ఇల్లు లేక ఇబ్బందులు ఎదుర్కొన్నాయని, ఇప్పుడు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా వారికి శాశ్వత నివాస సౌకర్యం కల్పించే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ప్రతి అర్హత కలిగిన కుటుంబానికి సొంత ఇంటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తున్నామని, లబ్ధిదారులు మంజూరు అయిన ఇళ్లను త్వరితగతిన నిర్మించుకుని కుటుంబాలతో సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకుని నాణ్యమైన గృహ నిర్మాణం చేపట్టాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, తాగునీరు, రహదారులు, విద్య, వైద్యం వంటి మౌలిక సదుపాయాల కల్పనతో పాటు పేదల గృహ అవసరాల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమన్వయం చేస్తూ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలులో అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలని, అర్హులైన ఒక్క లబ్ధిదారుడు కూడా నష్టపోకుండా చూడాలని సూచించారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో బెజ్జంకి మండల అభివృద్ధి అధికారి కె.ప్రవీణ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లింగాల శ్రీనివాస్, మాజీ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అక్కరవేణి పోచయ్య ముదిరాజ్, ఏఎంసీ వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు గూడెల్లి శ్రీకాంత్ తోపాటు వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, పార్టీ గ్రామ శాఖల అధ్యక్షులు పాల్గొన్నారు.



# సాంకేతికతతో విద్యాబోధన అందించాలి

## పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్

తొర్రూరు, జూన్ 22 వాయిస్ టుడే : సాంకేతికతను వినియోగించుకొని విద్యాబోధన అందించాలని పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్ అన్నారు.ఇటీవల కాకిరాల హరిప్రసాద్ జన్మదినాన్ని పురస్కరించుకుని సోమారం గ్రామ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలకు సుమారు రూ.2 లక్షల విలువచేసే ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్ బోర్డులను హరిప్రసాద్ వితరణ చేశారు. సోమవారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ఆ డిజిటల్ ప్యానెల్ బోర్డును ఎంఈఓ బుచ్చయ్య తో కలిసి ప్రారంభించారు.పాఠశాల హెచ్ఎం కె అశోక్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో కాకిరాల మాట్లాడుతూ ఇంటర్నెట్ అందుబాటులోకి రావడంతో ఉపాధ్యాయులు డిజిటల్ విధానంలో పాఠాలు బోధిస్తున్నారని, దీనివల్ల విద్యార్థులు ఎంతో అభివృద్ధి చెందుతారన్నారు. ఉపాధ్యాయులు టచ్ స్క్రీన్ ఆధారిత బోర్డు ద్వారా (ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్ బోర్డు) విద్యార్థులు బోధన చేయాలని సూచించారు. ప్రతీ స్కూళ్లో కంప్యూటర్ ల్యాబ్‌లను విద్యార్థులకు అందుబాటులో ఉం డేలా చూడాలన్నారు. డిజిటల్ బోధనతో విద్యార్థులకు పాఠాలపై ఆసక్తి, ఏకాగ్రత పెరుగుతుందని తెలిపారు.స్మార్ట్ క్లాస్‌ల ద్వారా నూతన విషయాలను నేర్చుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. ఊరు బడిని కాపాడుకునేందుకు అందరూ కృషి చేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ సహకారం అందిస్తానని హామీనిచ్చారు. పాఠశాలల అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి కోట్లాది రూపాయలు మంజూరి చేస్తున్నాడని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న వారు ఉన్నత స్థాయిలో ఉన్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ప్రజాప్రతినిధులు గ్రామస్తులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సోమారం సర్పంచ్ కె .లింగమూర్తి, ఉప సర్పంచ్ గాంధారి రామచంద్రు, మాజీ సర్పంచ్ తమ్మడపల్లి సంపత్, మాజీ ఉపసర్పంచ్ భాష బోయిన ప్రభాకర్, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం జెల్లా లక్ష్మీనారాయణ, అమ్మ పాఠశాల చైర్ పర్సన్ టి. మౌనిక, వార్డు సభ్యులు కె. రాజు, శ్రీలత, దామోదర్ గౌడ్, సమ్మక్క, వెంకన్న,దర్గయ్య, రజిని, నరేష్ యాదవ్, స్థానికులు కె సహదేవ్, సదానందం తదితరులు పాల్గొన్నారు.

# వృధాగా పోతున్న మంజీరా నీరు పట్టించుకోని మిషన్ భగీరథ అధికారులు



నర్సాపూర్ (వాయిస్ టుడే) : హత్నూర మండల పరిధిలోని మంగాపూర్ గ్రామ శివారులో మంజీరా వాటర్ పైప్ లైన్ లీకేజ్ వల్ల రోడ్డుపై వృధాగా పోతున్న మంచినీరు మీరు లేక గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్న మిషన్ భగీరథ అధికారులు మాత్రం చూసి చూడనట్టు వివరించడం ఎంతవరకు సమంజసమని ప్రజలు ఆరోపిస్తున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు బాగు చేసి తమకు నీరు అందే విధంగా చూడాలని పలువురు కోరుతున్నాను.

VOICE OF PRAJALU వాయిస్ ఆఫ్ ప్రజలు
ప్రజల గొంతుక - నిజం కోసం.. తెలుగు దినపత్రిక
హైదరాబాద్
మంగళవారం 23 జూన్ 2026



## 5800 వద్దు 20000 పోలీసు ఉద్యోగాల నోటిఫికేషన్ విడుదల చేయాలి

**భీమ్ ఆర్మీ ఆధ్వర్యంలో కలెక్టర్ గారికి వినతిపత్రం**

రాజన్న సిరిసిల్ల, కొనరావుపేట, జూన్ 22, (వాయిస్ టుడే): పోలీసు ఉద్యోగాల నోటిఫికేషన్ 5800 వద్దు ఖాళీ ఉన్న 20వేల నోటిఫికేషన్ విడుదల చేయాలని భీమ్ ఆర్మీ ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షులు దొబ్బల ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ గతంలో డీజీపీ గారు పోలీస్ శాఖలో 14 వేల పైచిలుకు పోస్టులు ఖాళీగా ఉన్నాయని వాటిని భర్తీ చేయడం కోసం ప్రభుత్వానికి ప్రతిపాదికలు పంపామని చెప్పినప్పటికీ గత నెల రోజుల ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి పోలీస్ ఉద్యోగాల 5800 పోస్టులతో నోటిఫికేషన్ విడుదల చేస్తున్నామని చెప్పడం జరిగింది దీనివల్ల పోలీసు ఉద్యోగుల కోసం ఎదురుచూస్తున్న లక్షలాదిమంది నిరుద్యోగులు నిరాశకు గురి అయ్యారని అన్నారు గత నాలుగు సంవత్సరాలుగా పోలీసు ఉద్యోగం లక్ష్యంగా ఇంటిని విడిచిపెట్టి కోచింగ్ సెంటర్ లో ప్రిపేర్ అవుతూ వయసు దాటిపోతున్న నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తున్నరాని వారిని నిరాశకు కృషి చేయకుండా పోలీస్ శాఖ తెలిపినటువంటి కాళీ ఉన్న అన్ని పోస్టులను భర్తీ చేయడం కోసం నోటిఫికేషన్ విడుదల చేయాలని అన్నారు అలాగే జీవో నెంబర్ 46 ను రద్దు చేయాలని ఈ జీవో వల్ల కొన్ని జిల్లాలకే మేలు జరుగుతుందని మిగతా జిల్లాల అభ్యర్థులు నష్టపోతారనీ అన్నారు అలాగే వయోపరిమితి ఎస్సైకి 38 సంవత్సరాలుగా కానిస్టేబుల్ కు 36 సంవత్సరాలు గారు సడలింపు ఇవ్వాలని కోరారు ఎందుకంటే కరోనా టైం నుంచి ఇదే ఉద్యోగుల కోసం కష్టపడుతున్న నిరుద్యోగలకు చివరి అవకాశం గా వారికి వాయస్సు సడలింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ఈ ఉద్యమం తీవ్ర రూపం దాల్చి పెద్ద ఎత్తున ఉద్యమం ఉధృతంగా ఎగిసిపడుతాదని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో నాయకులు హరీష్ మహేష్ మధు రాజు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## సి ఎస్ ఆర్ నిధులతో అంగన్వాడి కేంద్ర భవనం వాటర్ ప్లాంట్ కు భూమి పూజ

నర్సాపూర్ : హత్నూర మండల పరిధిలోని గుండ్ల మాచునూర్ బొక్కల గూడెం గ్రామంలో సోమవారం నాడుఅరబిందో ఫార్మా పరిశ్రమ సి ఎస్ ఆర్ నిధులతో అంగన్వాడి కేంద్ర భవనం వాటర్ ప్లాంట్ కు భూమి పూజ చేశారు ఈ సందర్భంగా అరబిందో ఫార్మా అడ్మిన్ ఆఫీసర్ శోభన్ బాబు గుండ్ల మాచునూర్ సర్పంచ్ శ్రీహరి మాట్లాడుతూ పరిశ్రమల వలన చుట్టుపక్కల గ్రామాలకు ఉపాధి కల్పిస్తూ అదేవిధంగా సి ఎస్ ఆర్ ఫండ్ ద్వారా తదితర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో పరిశ్రమ ప్రతినిధులు గుండ్ల మాచునూర్ సర్పంచ్ శ్రీహరి ఉప సర్పంచ్ శంకర్ వార్డు సభ్యులు గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు.

## యూరియా యాప్ ను రద్దు చేయాలి

**రైతు సంఘం నేత దేవి రెడ్డి అశోక్ రెడ్డి డిమాండ్**

మాడుగుల పల్లి జూన్ 22 (వాయిస్ టుడే): యూరియా యాప్ ను వెంటనే రద్దుచేసి రైతులకు వానాకాలం లో రైతు భరోసాను ఇచ్చి ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు దేవి రెడ్డి అశోక్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో మాడుగులపల్లి ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఎమ్మార్వో కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం అశోక్ రెడ్డి మాట్లాడుతూ యూరియా యాప్ ను రద్దు చేయాలని అదేవిధంగా పెండింగ్లో ఉన్న రైతు భరోసా ను వానకాలం రైతు భరోసాను విడుదల చేయాలని రెండు లక్షల రుణమాఫీ పూర్తి చేయాలని కొనుగోలు చేసిన ధాన్యం బోనస్ ను వెంటనే విడుదల చేయాలని అదే విధంగా కాంప్లెక్స్ ఎరువులు సొసైటీ ద్వారా ఎమ్మార్పీ ధరలకు అందించాలని ఎరువుల ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి దేవి రెడ్డి మల్లారెడ్డి రైతు సంఘం నాయకులు పోల్ రాజు సీతారాం రెడ్డి పాల్గొనడం జరిగింది.



## మృతిని కుటుంబానికి మానవతా దృక్పథంతో గడ్డం పురుషోత్తం రెడ్డి ఆర్థిక సహాయం అందజేత

**మానవత్వం పరిమళించిన వేళ**

మాడ్గులపల్లి, జూన్ 22 (వాయిస్ టుడే): మండలంలోని తోపుచర్ల గ్రామానికి చెందిన వల్లపు దాస్ రాములు అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయమని కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గడ్డం పురుషోత్తం రెడ్డి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు గౌని నిరంజన్ తదితర నాయకులకు తెలుపగా వారి కుటుంబాన్ని గ్రామ కాంగ్రెస్ నాయకులు పరామర్శించి ఐదు వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. మృతుని కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు గౌనిరంజన్, ఉప సర్పంచ్ వల్లపు నరేష్, నన్నెబోయిన లింగయ్య యాదవ్, ఎస్.కె సర్దార్, ఎస్ కె ఖలీల్, పాల్వాయి శీను, వల్లపు దాస్ జనార్ధన్, వల్లపు దాస్ అశోక్, రాచూరి యాదయ్య, రషీద్, రవి, లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు

# పెద్దమ్మతల్లి ఆలయంలో వైభవంగా మైలపట్నం కార్యక్రమం

**ప్రతి ఇంటి నుంచి నీటి బిందెలతో మహిళల ర్యాలీ**

**జై పెద్దమ్మతల్లి నినాదాలతో మార్మోగిన మండల కేంద్రం**



చిగురుమామిడి, జూన్ 22 (వాయిస్ ఆఫ్ ప్రజలు): మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన శ్రీ పెద్దమ్మతల్లి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాల సందర్భంగా సోమవారం నిర్వహించిన మైలపట్నం (మైలపోలు) కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించారు. సుమారు రూ.1.50 కోట్ల వ్యయంతో నిర్మించిన నూతన దేవాలయంలో ఈ నెల 29న జరగనున్న విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి ముందస్తు వేడుకల్లో భాగంగా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు చెరుకు సంజీవ్ కుమార్ ఆధ్వర్యంలో మైలపట్నం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం వేళ నుంచే గ్రామంలోని ప్రతి గడప నుంచి మహిళలు నీటి బిందెలను తలపై మోసుకొని డప్పు చప్పుళ్లు, సాంప్రదాయ వాయిద్యాల నడుమ ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు. భక్తుల హర్షధ్వానాలు, "జై పెద్దమ్మతల్లి" నినాదాలతో ఆలయ పరిసరాలు మార్మోగిపోయాయి. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో కాకిపడిగల బృందం సభ్యులు రెడ్డబోయిన గంగారం ఆధ్వర్యంలో సంప్రదాయ పద్ధతిలో మైలపట్నం నిర్వహించి, దాని విశిష్టతను కథా రూపంలో భక్తులకు వివరించారు. పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠకు వారం రోజుల ముందు గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షిస్తూ తరతరాలుగా వస్తున్న ఆనవాయితీ ప్రకారం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

ఆలయ కమిటీ సభ్యులు, ముదిరాజ్ సంఘం నాయకులు మాట్లాడుతూ జాతర ఉత్సవాలను విజయవంతం చేసేందుకు గ్రామ ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఉత్సవాల్లో భాగంగా జూన్ 24న పోచమ్మ బోనాలు, జూన్ 29న శ్రీ పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠ, జూలై 1న అమ్మవారికి బోనాల సమర్పణ, జూలై 2న ఒడి బియ్యం కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలతో శ్రీ పెద్దమ్మతల్లి జాతర మహోత్సవాలు ముగియనున్నట్లు వెల్లడించారు. భక్తి, సంప్రదాయం, సామూహిక ఐక్యతకు ప్రతీకగా నిలిచిన మైలపట్నం కార్యక్రమం గ్రామ ప్రజల్లో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపగా, రానున్న విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలకు శుభారంభంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షుడు పొగాకుల రమేష్, కార్యదర్శి గూడ సతీష్ కుమార్, సంఘం పెద్దమనిషి చెరుకు చిన్నసమ్మయ్య, మాజీ పెద్దమనిషి పొన్నం వెంకటరాజయ్య, కార్యవర్గ సభ్యులు చెరుకు నర్సయ్య, పొన్నం బాలయ్య, పొగాకుల శ్రీకాంత్, జెట్టి సమ్మయ్య, బొల్లి రాములు, మల్లం సదానందం, ఆలయ కమిటీ సభ్యులు పొగాకుల కనకయ్య, బొల్లి పరుశురాములు, చెరుకు రాజయ్య, పొన్నం సంపత్, పెసరి శ్రీనివాస్, మల్లం సతీష్ కుమార్, మల్లం కుమారస్వామి, బొల్లి రాజయ్య, పొన్నం చిన్న మల్లయ్య, ముద్రవేణి కుమారస్వామి, చెరుకు రమేష్, పొగాకుల సదానందం తదితరులు పాల్గొన్నారు.

## హుజూర్‌నగర్‌లో పట్టణంలో ఘనంగా మొహర్రం (పీర్ల పండుగ)అగ్నిగుండం కార్యక్రమం



హుజూర్‌నగర్, జూన్ ,22 (వాయిస్ టుడే ప్రతినిధి): హుజూర్‌నగర్ పట్టణంలోని ఏడో షరగతిలో పీర్ల ముజావర్ షేక్ సైదా ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం పీర్ల అగ్నిగుండం కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తరతరాలుగా హిందూ--ముస్లిం సౌభ్రాతృత్వానికి ప్రతీకగా జరుపుకునే పీర్ల పండుగను ఈ నెల 16వ తేదీ నుంచి 26వ తేదీ వరకు 11 రోజుల పాటు ఘనంగా నిర్వహిస్తున్నారు.పండుగలో భాగంగా మూడో షరగతిలో చందమామ పీరు, గౌడ సంఘం పీరు ఊరేగింపులు నిర్వహించారు. ఈ ఊరేగింపులో గౌడ సంఘం నాయకులు, గీత కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం ఐదో షరగతిలో పట్టణంలోని పీర్లను ఊరేగించారు.ఏడో షరగతిలో నిర్వహించిన అగ్నిగుండం కార్యక్రమంలో భక్తులు అగ్నిగుండంలో నడుస్తూ మొక్కులు చెల్లించుకుని, తమ కోరికలు నెరవేరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో 19వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ వల్లపుదాసు కృష్ణ గౌడ్ , పొనుగుపాటి శ్రీనివాస్ , చందా నవీన్, విక్రమ్, ముత్తినేని వెంకటేశ్వర్లు అబ్బిమాళ్ల కోటి విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. వారు పీర్ల గుండం చుట్టూ ప్రదక్షిణలు చేసి "అసైదుల్లా సైదులు" అంటూ అగ్నిగుండంలో నడిచి మొక్కులు తీర్చుకున్నారు.ం



## బదిలీపై వెళ్తున్న ఫీల్డ్ ఆఫీసర్ నీలేష్‌కు ఘనంగా సన్మానం

ఝరాసంగం జూన్22 (వాయిస్ టుడే) : ఝరాసంగం మండలంలోని కెనరా బ్యాంక్‌లో పనిచేస్తూ బదిలీపై వెళ్తున్న ఫీల్డ్ ఆఫీసర్ నీలేష్‌కు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఘనంగా సన్మానం చేశారు. ఆయన చేసిన సేవలకు కృతజ్ఞతలు తెలుపుతూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు..?ఈ సందర్భంగా యువ నాయకులు.అభిలాష్ రెడ్డి మాట్లాడుతూ, "కెనరా బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ నీలేష్ సేవలు. మరువలేనివి. రైతుల కష్టాలను అర్థం చేసుకుని, పని ఒత్తిడి ఎంత ఉన్నప్పటికీ ఓపికతో అందరికీ సకాలంలో సేవలు అందించారు" అని పేర్కొన్నారు. ఇలాంటి ఉత్తమ సేవలు అందించిన నీలేష్‌కు కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు తెలుపుతూ, ఆయన భవిష్యత్తు జీవితానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, సూర్యారెడ్డి, సందీప్ రెడ్డి, ఖైరుద్దీన్, శేఖర్, రవికుమార్, అశోక్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఆర్టీసీ ఆసుపత్రికి ఫ్రీజ్ అందజేత

**తల్లి జ్ఞాపకార్థంగా సేవా కార్యక్రమం**

**రోగుల అవసరాల కోసం ముందుకొచ్చిన ఆర్టీసీ డ్రైవర్**

**సామాజిక సేవలో ఆదర్శంగా నిలిచిన సి.ఎల్. కాంత్**

కొత్తగూడెం జూన్ 22 వాయిస్ టుడే : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం ఆర్టీసీ డ్రైవర్ డ్రైవర్ సి.ఎల్. కాంత్ తన తల్లి జ్ఞాపకార్థంగా కొత్తగూడెం ఆర్టీసీ ఆసుపత్రికి ఫ్రీజ్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆర్టీసీ ఆసుపత్రి డాక్టర్ వేణుగోపాల్ కి ఫ్రీజ్‌ను అధికారికంగా అందించారు. సామాజిక సేవాభావంతో ఆసుపత్రి అవసరాల కోసం అందించిన ఈ ఫ్రీజ్ రోగులకు, సిబ్బందికి ఉపయోగపడనుందని ఆసుపత్రి వర్గాలు పేర్కొన్నాయి. ఆసుపత్రి డాక్టర్ వేణుగోపాల్ మాట్లాడుతూ ఆసుపత్రి అవసరాలను గుర్తించి ఫ్రీజ్‌ను అందించడం అభినందనీయమని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులకు సామాజిక సేవకులు, దాతలు ముందుకు వచ్చి అవసరమైన వస్తువులు అందించడం ద్వారా రోగులకు మెరుగైన సేవలు అందించవచ్చని తెలిపారు . సి.ఎల్. కాంత్ చేసిన సేవ ఇతరులకు కూడా ఆదర్శంగా నిలుస్తుందని కొనియాడారు. కార్యక్రమంలో ఆర్టీసీ ఉద్యోగులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొని సి.ఎల్. కాంత్‌ను అభినందించారు. సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలు చేపట్టే వారు మరింత మంది ముందుకు రావాలని వారు ఆకాంక్షించారు.

## సంక్షేమ వసతి గృహాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

**-- పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలు పెంచాలి**

**RYSF రాష్ట్ర అధ్యక్షులు పరుచూరి రాజేంద్ర బాబు డిమాండ్.**

కృష్ణా జిల్లా-గన్నవరం(వాయిస్ టుడే): సంక్షేమ వసతి గృహాలలో మౌలిక సదుపాయాలు కల్పించి పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలు పెంచాలనీ రైట్స్ ఫర్ యూత్ అండ్ స్టూడెంట్స్ ఫోరమ్ కేూఫీ రాష్ట్ర అధ్యక్షులు పరుచూరి రాజేంద్ర బాబు కోరారు. విజయవాడ గాంధీనగర్ లోని సంఘ కార్యాలయం లో జిల్లా నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులు అనేక సమస్యలతో సతమతమవుతున్నా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని చెబుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో హాస్టళ్ల పరిస్థితి ఆందోళనకరంగా ఉందన్నారు. అనేక హాస్టళ్లలో సరిపడా తాగునీటి సౌకర్యం, పరిశుభ్రమైన మరుగుదొడ్లు, స్నానాల గదులు, విద్యుత్, ఫ్యాన్లు, లైట్లు వంటి కనీస సదుపాయాలు కూడా పూర్తిస్థాయిలో అందుబాటులో లేవన్నారు. కొన్ని హాస్టల్ భవనాలు శిథిలావస్థకు చేరుకొని విద్యార్థుల ప్రాణాలకు ముప్పుగా మారాయన్నారు.

# కాంగ్రెస్ వైఫల్యాలతో రైతాంగం సంక్షోభంలోకి నెట్టబడింది

**ఎన్నికల హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం**

**వైరా సమావేశంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్**

**బీఆర్ఎస్ బలోపేతానికి కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలి**

**వైరా నియోజకవర్గ నాయకులు బాదావత్ బాలాజీ**





వైరా (వాయిస్ టుడే ప్రతినిధి) : ఖమ్మం జిల్లా వైరాలోని కమ్మ కళ్యాణ మండపంలో సోమవారం నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీలు తాత మధుసూదన్, తక్కెళ్లపల్లి రవీందర్ రావు, వైరా నియోజకవర్గ నాయకులు బాదావత్ బాలాజీతో పాటు పలువురు పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతాంగం, సామాన్య ప్రజల పరిస్థితి మరింత దయనీయంగా మారిందని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు అండగా నిలిచిన రైతుబంధు, రైతు బీమా వంటి సంక్షేమ పథకాలు ప్రస్తుతం నిర్వీర్యమయ్యాయని ఆరోపించారు. రైతు బీమా ప్రీమియం చెల్లింపుల్లో ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా రూ.1,400 కోట్లకు పైగా బకాయిలు పేరుకుపోయాయని పేర్కొన్నారు.

కేసీఆర్ నాయకత్వంలో రైతు చనిపోతే పది రోజులలోనే రూ.5 లక్షల బీమా సాయం కుటుంబ సభ్యుల ఖాతాల్లో జమ అయ్యేది. ప్రస్తుతం రైతు బీమా వ్యవస్థ పూర్తిగా స్తంభించింది అని పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. రుణమాఫీ అమలులోనూ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని, యూరియా సరఫరాలో అవ్యవస్థ నెలకొన్నదని ఆయన ఆరోపించారు. యాసంగి ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం కారణంగా రైతులు తీవ్ర నష్టాలు చవిచూశారని అన్నారు. ఈ సందర్భంగా వైరా నియోజకవర్గ నాయకులు బాదావత్ బాలాజీ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. రైతులు, మహిళలు, యువత ఎదుర్కొంటున్న సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తలు గ్రామ స్థాయి నుంచి మరింత సమన్వయంతో పనిచేసి బీఆర్ఎస్‌ను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు నెలకు రూ.2,500, వృద్ధులకు రూ.4,000 పెన్షన్, నిరుద్యోగ భృతి సహా కాంగ్రెస్ ప్రకటించిన ప్రధాన హామీలు ఇంకా పూర్తిస్థాయిలో అమలు కాలేదని నాయకులు విమర్శించారు. రాష్ట్రంలో ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కట్టా కృష్ణార్జునరావు, వనమా విశ్వేశ్వరరావు, బాణాల వెంకటేశ్వర్లు, బాణోత్ మనీషా లక్ష్మి, పలువురు కౌన్సిలర్లు, సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**